ప్రజాశక్తి

బుధవారం 14 ఆగస్టు 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

జోగి రాజీవ్‌ను విజయవాడ ఎసిబి కోర్టుకు తరలిస్తున్న పోలీసులు

జోగి రాజీవ్‌కు రిమాండ్

ప్రజాశక్తి-విజయవాడ, ఇబ్రహీంపట్నం : మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడు రాజీవ్‌కు ఎసిబి కోర్టు న్యాయమూర్తి హిమబిందు మంగళవారం రాత్రి రిమాండ్ విధించారు. ఈనెల 23 వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇదే కేసులో అరెస్టయిన ఎ3 మండల సర్వేయర్‌కూ రిమాండ్ విధిస్తూ తీర్పుచెప్పారు. దీంతో వారిని విజయవాడ సబ్ జైలుకు తరలించారు. రాజీవ్‌ను ఎసిబి కోర్టు ఎదుట హాజరుపరుస్తున్నట్లు తెలుసుకున్న వైసిపి శ్రేణులు కోర్టు వద్దకు భారీగా చేరుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు హడావుడి కనిపించింది.

కక్ష సాధింపుతోనే అరెస్టు : మాజీ మంత్రి జోగి

ప్రభుత్వ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే తన కుమారుడిని ఎసిబి అధికారులు అరెస్టు చేశారని మాజీ మంత్రి జోగి రమేష్ అన్నారు. తాను బలహీన వర్గాల నుంచి ఎదిగిన నాయకుడినని, తన కుటుంబంపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని అన్నారు. ఏమీ తెలియని తన కుమారుడిని అరెస్ట్ చేసి జైలులో పెట్టాలనుకుంటున్నారని మండిపడ్డారు.

వైసిపి శ్రేణుల నిరసన

జోగి రమేష్ ఇంట్లో ఎసిబి అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలియగానే పరిసర ప్రాంతాల్లోని వైసిపి శ్రేణులు అక్కడికి చేరుకున్నాయి. ఎసిబి సోదాలను, రాజీవ్ అరెస్టును నిరసించాయి. వీరి నిరసనలు లెక్కచేయకుండా రాజీవ్‌ను ఎసిబి అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

జోగి రాజీవ్ అరెస్టు

వార్త మెయిన్‌లో

దసరా నుండి పవిత్ర సంగమం వద్ద నిత్య హారతులు

- మంత్రులు సారథి, ఆనం, నారాయణ
- ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం ఫెర్రీలోని పవిత్ర సంగమం వద్ద నిత్య హారతులు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రుల బృందం ప్రకటించింది. వచ్చే దసరా నాటికి నిత్య హారతులను పున: ప్రారంభిస్తామని తెలిపింది. ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా పవిత్ర సంగమాన్ని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించింది. రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరి నారాయణ మంగళవారం పవిత్ర సంగమ ప్రాంతాన్ని పరిశీలించారు. మైలవరం ఎంఎల్‌ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ వినతి మేరకు పవిత్ర సంగమ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర మంత్రులు...వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ సిఎం చంద్రబాబుతో పవిత్ర సంగమం అభివృద్ధి గురించి చర్చించామని, 50 ఎకరాల భూ సేకరణ చేసి దేవాలయాన్ని నిర్మించి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించారని చెప్పారు. పవిత్ర సంగమ ప్రాంతంలోని నదిలో ఉన్న లంక భూముల రికార్డులు రెవెన్యూ అధికారులు అందజేయాలని ఆదేశించారు. లంక భూములను సేకరిస్తే పర్యాటకరంగం అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ కొంత స్థలాన్ని సేకరించి ఆగమ శాస్త్రం ప్రకారం దేవాలయాన్ని నిర్మిస్తామన్నారు. రాష్ట్రంలోనే ఒక ఐకానిక్ ప్రదేశంగా, ఆధ్యాత్మిక ప్రాంతంగా పవిత్ర సంగమాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఇందుకుగాను సిఆర్‌డిఎ నుండి నిధులు కేటాయిస్తామన్నారు. మంత్రి ఆనం మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పవిత్ర సంగమం అభివృద్ధికి అంచనాలు వేసి పనులు ప్రారంభిస్తున్నాయని, 30 నుండి 45 రోజుల్లో దసరా నాటికి కృష్ణ, గోదావరి నదుల పవిత్ర సంగమంలో నిత్య హారతులు ప్రారంభిస్తామని తెలిపారు. గతంలో ఖర్చును డివిఆర్ ట్రస్ట్ వారు 25 శాతం, దుర్గా మల్లేశ్వర దేవస్థానం వారు 75 శాతం భరించారని తెలిపారు. ప్రస్తుతం వాటా ఎంత అనేది చర్చించనున్నట్లు తెలిపారు. దుర్గగుడి ఇఒ రామారావు మాట్లాడుతూ సుమారు నిత్య హారతులకు రూ.88 లక్షల పైనే ఖర్చవుతుందన్నారు. ఇతర నెలవారీ ఖర్చులు రూ.11 లక్షలు అవసరం అవుతాయని తెలిపారు. నిరంతరాయంగా హారతులకు 20 మంది పూజారులు అవసరమన్నారు. ఈకార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ నిధి మీనా, తిరువూరు ఆర్‌డిఒ మాధవి, రీజనల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్, ఇరిగేషన్ ఈఈ కృష్ణారావు, దేవస్థానం ఈఈలు ఎల్.రమ, కోటేశ్వరరావు, కొండపల్లి మున్సిపల్ కమిషనర్ బి. రమ్యకీర్తన, వెస్ట్ డిసిపి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పవిత్ర సంగమం ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మంత్రులు సారథి, ఆనం, నారాయణ

రిహార్సల్స్‌ను పరిశీలిస్తున్న డిజిపి తిరుమలరావు, ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్, కలెక్టర్ డాక్టర్ జి.సృజన

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రిహార్సల్స్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 15న రాష్ట్రస్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరగనున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల సమక్షంలో మంగళవారం ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ నిర్వహించారు. డిజిపి సీహెచ్ ద్వారకా తిరుమలరావు, ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ (పొలిటికల్) ఎస్.సురేష్ కుమార్... ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన, ఎపిఎస్‌పి డిఐజి బి.రాజ కుమారి, ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్‌వీ.రాజశేఖర బాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్ తదితరులతో కలిసి రిహార్సల్స్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సిఎం చంద్రబాబు ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. వేడుకల కవాతులో తెలంగాణ స్టేట్ పోలీస్, ఏపీఎస్‌పీ రెండో బెటాలియన్ (కర్నూలు), ఏపీఎస్‌పీ మూడో బెటాలియన్ (కాకినాడ), ఏపీఎస్‌పీ 11వ బెటాలియన్ (కడప), ఏపీఎస్‌పీ 16వ బెటాలియన్ (విశాఖపట్నం), ఎన్‌సీసీ బాలురు, ఎన్‌సీసీ బాలికలు, ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏపీ రెడ్‌క్రాస్ సొసైటీ, ఏపీ సైనికల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ బందాలు పాల్గొననున్నాయి. కర్నూలు, కాకినాడ, విజయనగరం, మంగళ గిరి, వెంకటగిరి, కడప, అనంతపురం, విశాఖ పట్నం, మంగళగిరి ఏపీఎస్‌పీ బెటాలియన్లు, పైప్‌బ్యాండ్, ఎస్‌ఏఆర్ సీపీఎల్ హైదరాబాద్ యూనిట్ బ్రాస్, పైప్ బ్యాండ్స్ బృందాలు పాల్గొననున్నాయి.

కలెక్టర్ సృజనకు వినతిపత్రం అందిస్తున్న సిఐటియు నేతలు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, డివి.కృష్ణ, ఎ.వెంకటేశ్వరరావు, సోమేశ్వరరావు

గాయపడిన క్వారీ కార్మికునికి మెరుగైన వైద్యం అందించాలి

కలెక్టర్‌కు సిఐటియు నేతల వినతి

ప్రజాశక్తి - విజయవాడ : కంచకచర్ల మండలం పరిటాల గ్రామంలోని పవన్ క్రషర్స్ ప్రమాదంలో గాయపడిన చిన్న కొమ్ముల గౌడ్‌కు మెరుగైన వైద్యం అందించాలని, నష్ట పరిహారం చెల్లించి అన్ని విధాలుగా బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజనకు సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు డివి కృష్ణ విజ్ఞప్తి చేశారు. కలెక్టరేట్‌లోని ఆమె చాంబర్‌లో మంగళవారం కలెక్టర్ సృజనకు నేతలు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా డివి కృష్ణ, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ వరుస ప్రమాదాలకు కారణమవుతున్న పవన్ క్రషర్స్ యాజమాన్యంపై సమగ్ర విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

క్వారీలో ప్రమాదంపై విచారణ (మిగతా 2లో)

15న అన్న క్యాంటీన్‌కు సిఎం ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - గుడివాడ : ఈనెల 15న కృష్ణాజిల్లా గుడివాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఖరారైంది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున గుడివాడలో ఆయన అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తారు. ఇందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ బాలాజీ, జిల్లా ఎస్‌పి ఆర్ గంగాధరరావు, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, ఇతర అధికారులతో కలిసి మంగళవారం గుడివాడ పురపాలక సంఘం 24వ వార్డులోని తుమ్మల రామబ్రహ్మం మున్సిపల్ పార్కులోని అన్న క్యాంటీన్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. వివిధ శాఖల అధికారులతో సమావేశమై ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఎన్టీఆర్ స్టేడియంలో హెలిప్యాడ్ నిర్వహణ బాధ్యతలు మచిలీపట్నం ఆర్డీవో, అన్న క్యాంటీన్ వద్ద ఏర్పాట్లు, క్యాంటీన్‌కు ఆహారం సిద్ధం చేయడంలో అక్షయపాత్ర సంస్థ ప్రతినిధులతో సమన్వయానికి గుడివాడ మున్సిపల్ కమిషనర్, ప్రజా వేదిక ఏర్పాట్లు, డ్యూటీ, మీడియా పాసుల జారీ గుడివాడ ఆర్డీవోకు అప్పగించారు. మధ్యాహ్నం 12.30కు గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలోని హెలిప్యాడ్‌లో సియం వస్తారని, రామబ్రహ్మం మున్సిపల్ పార్కులోని అన్న క్యాంటీన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 1.40కు పర్యటన ముగించుకుని వెళతారని తెలిపారు. ఈ సమావేశంలో ఐఎస్‌డబ్ల్యు డిఎస్‌పి రాంబాబు, ఎఎస్‌పి ప్రసాద్, గుడివాడ డిఎస్‌పి శ్రీకాంత్, గుడివాడ ఆర్డిఓ పి.పద్మావతి, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు, పెడన, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, బాలసుబ్రమణ్యం, వెంకటేశ్వరరావు, వెంకటరామయ్య, వెంకటేశ్వరరావు, ఆర్‌అండ్‌బి ఈఈ శ్రీనివాసరావు, డిపిఓ నాగేశ్వర నాయక్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సతీష్ పాల్గొన్నారు.

సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ డికె బాలాజీ

ఎన్‌టిఆర్ జిల్లాలో నిషేధాజ్ఞలు అమలు

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో అండర్ సెక్షన్ 163 భారతీయ నాగరిక సురక్ష సహిత -2023 (బిఎన్ఎస్ఎస్) (144 (2) సిఆర్‌పిసి కింద నిషేధాజ్ఞలు అమలు చేస్తూ పోలీస్ కమిషనర్, మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఎస్.వి.రాజ శేఖర బాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజా జీవనానికి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు, అలాగే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఈనెల 13 నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని తెలిపారు. ఈ సమయంలో ఇబ్రహీంపట్నం, భవానీపురం, వన్ టౌన్, టూటౌన్, ఎన్.ఎన్.పురం, ఏ.ఎస్.నగర్, నున్న, గవర్నర్ పేట, సూర్యారావు పేట, కష్ణలంక, మాచవరం, గుణదల, పటమట పోలీస్ స్టేషన్ల పరిధిలో నలుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం బహిరంగ ప్రదేశాలలో గుమిగూడరాదని, కర్రలు, రాళ్లు, ఇతర మారణాయుధాలు పట్టుకుని తిరగరాదని పేర్కొన్నారు. ఈ నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

74 మందికి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : మద్యం సేవించి వాహనాలు నడిపిన 74 మందికి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పుచెప్పారు. నగరంలోని 1వ, 2వ, 4వ ట్రాఫిక్ పోలీసులు మొత్తం 74 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపిన నిందితులను మంగళవారం ఆరో మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్, రైల్వే కోర్టుల్లో పెట్టారు. న్యాయమూర్తులు లెనిన్ బాబు, ఆర్.వి.శర్మ 10 మందికి ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున, మిగిలిన 64 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు.

ఎస్ఆర్ఆర్ విద్యార్థులు హర్ ఘర్ తిరంగా ర్యాలీ

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్టీఆర్ జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ నిర్వమించారు. 500 మంది విద్యార్థినీ విద్యార్థులతో 125 అడుగుల భారీ జాతీయ పతాకంతో ఎస్ఆర్ఆర్ కళాశాల నుంచి బిఎస్ఎన్ఎల్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రముఖ వైద్యులు, రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ జి సమరం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లేటి రమేష్, ఎస్ఆర్ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, శైలజ, ఎన్టీఆర్ జిల్లా యువజన సర్వీసుల శాఖ మేనేజర్ డి.సుబ్బారావు, ఏపీ రెసిడెన్షియల్ ఉమెన్స్ కాలేజి ఎన్ఎస్ఎస్పిఒ లావణ్య, యువజనుల శాఖ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఫీల్డ్ ఆఫీసర్ అభిజ్ఞాన్ నెహ్రూ పాల్గొన్నారు.

ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయండి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : జాతీయ సమైక్యతను చాటిచెప్పేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. నగరంలోని కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో మంగళవారం హర్ ఘర్ తిరంగా- తిరంగా కాన్వాస్‌పై సంతకాల కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ సృజన.. డీఆర్‌వో వి.శ్రీనివాసరావు తదితరులతో కలిసి కాన్వాస్‌పై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో విఎంసి అదనపు కమిషనర్లు డాక్టర్ ఎ.మహేష్, కేవీ సత్యవతి, పౌర సరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాసరెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ కె.రమేష్ పాల్గొన్నారు.

కండ్రికలో తాగునీటి సమస్యను పరిష్కరించండి

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశం

ప్రజాశక్తి-విజయవాడ : కండ్రిక శివారు ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను 24 గంటలు పరిష్కరిం చాలని విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. మంగళవారం ఆయన 64వ డివిజన్ పాతపాడు, కండ్రిక, ప్రకాష్ నగర్, నూజివీడు రోడ్డు, ఐజిఎంసి స్టేడియం ప్రాంతాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో విఎంసి ఇఇ వి. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంటింటి ఓటర్ జాబితా సర్వేకు సిద్ధం

పజాశక్తి-విజయవాడ : ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల జాబితా సవరణ తయారీలో భాగంగా బీఎల్వోల ద్వారా ఇంటింటి ఓటర్ జాబితా సర్వే నిర్వహించాలని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రధాన కార్యాలయం అమరావతి నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్ఓలతో మంగళవారం సీఈవో వివేక్ యాదవ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని కలెక్టరేట్ నుండి కలెక్టర్ డాక్టర్ జి.సజన, డిఆర్వో వి.శ్రీనివాసరావు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎం. దుర్గాప్రసాద్ హాజరయ్యారు.

ఇంటింటికీ కుళాయి సర్వే పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ : ఇంటింటికీ కుళాయి, 'డ్రింక్ ఫ్రమ్ టాప్' అంశంపై విజయవాడ నగరపాలక సంస్థ సోమవారం నుండి ఇంటింటి సర్వే నిర్వహిసోంది. ఈసందర్భంగా విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం గాంధీనగర్‌లో ఇంటింటికీ కుళాయిపై జరుగుతున్న సర్వే తీరును పరిశీలించారు. అడ్మిన్ సెక్రటరీలు, ఎమినిటీ సెక్రటరీలు సర్వే చేసిన అంశాలపై నివేదికను సమగ్రంగా పొందుపరచాలని సూచించారు. ఈ వారాంతానికి నగరంలోని 2,17,083 అసెస్మెంట్ల సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలోఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

15న చికెన్, మటన్ షాపులు బంద్

ప్రజాశక్తి-విజయవాడ : 78వ స్వాతంత్ర దినోత్సవం నేపథ్యంలో నగరంలో ఈనెల 15న జంతు వధను నిషేధించినట్లు నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని అన్ని చికెన్, మటన్ షాపులు, చేపల మార్కెట్లు బంద్ చేస్తున్నట్లు తెలిపారు.

CHANGE OF NAME

I, **SYED KAREEM** (Old name) S/o. Syed Khasim, Resident of 8-82/1, Beside Abbas Foundry, Ravindra St., Near Masid, Gollapudi, Vijayawada Rural, NTR Dist., A.P. My Name has been changed to **SAYYAD KAREEM** (new name) S/o.Sayyad Khasim. Hereafter my name is known as **SAYYAD KAREEM.**

CHANGE OF NAME

I, **SABIHANA** (Old name) W/o. Sayyad Basheer Resident of 8-82/1, Beside Abbas Foundry, Ravindra St., Near Masid, Gollapudi, Vijayawada Rural, NTR Dist., A.P. My Name has been changed to **SABIHANA SAYYAD** (new name). Hereafter my name is known as **SABIHANA SAYYAD.**

CHANGE OF NAME

I, **SYED NAZEERUNNISA** (Old name) W/o.Syed Kareem, Resident of 8-82/2, Beside Abbas Foundry, Ravindra St., Near Masid, Gollapudi, Vijayawada Rural, NTR Dist., A.P. My Name has been changed to **SAYYAD NAZEERUNNISA** (new name) W/o. Sayyad Kareem. Hereafter my name is known as **SAYYAD NAZEERUNNISA.**

మహారాజశ్రీ మూడవ సీనియర్ సివిల్ జడ్జి :: విజయవాడ

I.A.No.66/2024 in O.S. No.70/2024

Between:
1. Burra Vijaya Bharathi
2. Akella Naga Sreevani ...పిటిషనర్స్ / వాదులు
(Rep. by GPA Holder 1st Plaintiff)

AND

Akella Srinivas and 2 others
రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To,
R-2 : Akella Surya Rama Krishna, S/o. (late) Sri Ramachandra Murthy, R/o. D.No.42-20-11, Water Tank Road, Old Ajit Singh Nagar, Vijayawada, NTR Dist-520015. Cell: 9652944544.
R-3: Akella Subrahmanyam, S/o. (late) Sri Ramachandra Murthy, R/o. Plot No.405, D.No.20-6-11, Near Lotus Landmark, Ayodya Nagar, Vijayawada, NTR Dist. Cell:9160674111.

పై దావాలో 2వ మరియు 3వ రెస్పాండెంట్స్ / ప్రతివాదులకు కోర్టు ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు సబ్ సర్వీస్ అనగా పత్రికాముఖమున 2 మరియు 3వ రెస్పాండెంట్స్ / ప్రతివాదులకు నోటీసులు ఆర్డరు వేసి ది.05-09-2024కి వాయిదా వేసి యున్నారు. ఇందుమూలముగా 2వ మరియు 3వ రెస్పాండెంట్స్ / ప్రతివాదులకు తెలియజేయునది ఏమనగా ది.05-09-2024న ఉదయం గం.10.30ని.లకు వారు స్వయముగా గానీ లేక తమ లాయరు గారి ద్వారా గానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై తమకు గల అభ్యంతరములు తెలుపుకొనవచ్చును. లేనియెడల పై దావా 2వ మరియు 3వ రెస్పాండెంట్/ ప్రతివాదులకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియచేయటమైనది.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

వాయిదా తేదీ: 05-09-2024

మెట్టపల్లి శివ రాంబాబు, అడ్వకేట్
డోర్ నెం.29-37-153, ఎస్‌విటి కాంప్లెక్స్, ఫస్ట్ ఫ్లోర్, షాపు నెం.8, రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ-520002. సెల్: 7659898985

మహారాజశ్రీ మూడవ సీనియర్ సివిల్ జడ్జి :: విజయవాడ

O.S. No.70/2024

Between:
1. Burra Vijaya Bharathi
2. Akella Naga Sreevani ... వాదులు
(Rep. by GPA Holder 1st Plaintiff)

AND

Akella Srinivas and 2 others
... ప్రతివాదులు

To,
D-2 : Akella Surya Rama Krishna, S/o. (late) Sri Ramachandra Murthy, R/o. D.No.42-20-11, Water Tank Road, Old Ajit Singh Nagar, Vijayawada, NTR Dist-520015. Cell: 9652944544.
D-3: Akella Subrahmanyam, S/o. (late) Sri Ramachandra Murthy, R/o. Plot No.405, D.No.20-6-11, Near Lotus Landmark, Ayodya Nagar, Vijayawada, NTR Dist. Cell:9160674111.

పై దావాలో 2వ మరియు 3వ ప్రతివాదులకు కోర్టు ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు సబ్ సర్వీస్ అనగా పత్రికాముఖమున 2 మరియు 3వ ప్రతివాదులకు నోటీసులు ఆర్డరు వేసి ది.05-09-2024కి వాయిదా వేసి యున్నారు. ఇందుమూలముగా 2వ మరియు 3వ ప్రతివాదులకు తెలియజేయునది ఏమనగా ది.05-09-2024న ఉదయం గం.10.30 ని.లకు వారు స్వయముగా గానీ లేక తమ లాయరు గారి ద్వారా గానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై తమకు గల అభ్యంతరములు తెలుపుకొనవచ్చును. లేనియెడల పై దావా 2వ మరియు 3వ ప్రతివాదులకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియచేయటమైనది.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

వాయిదా తేదీ: 05-09-2024

మెట్టపల్లి శివ రాంబాబు, అడ్వకేట్
డోర్ నెం.29-37-153, ఎస్‌విటి కాంప్లెక్స్, ఫస్ట్ ఫ్లోర్, షాపు నెం.8, రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ-520002. సెల్: 7659898985

IN THE COURT OF THE XIV ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA

FCOP No.215/2022

Between:
Naraharisetty Kavya ... Petitioner

AND

Naraharisetty Avilash
... Respondent
S/o. Rama Rao, D.No.61-7/10-4, Ganesh Road, 1st Floor, Korevari Street, Balaji Nagar, Krishna Lanka, Vijayawada-13, NTR Dist.

పై పిటిషన్‌ను పిటిషనర్, రెస్పాండెంట్ పై దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో రెస్పాండెంట్ పై కోర్టు వారి ఎదుట హజరు అగు నిమిత్తము ది.4-9-2024 తేది ఉదయం గం.10.30 ని.లకు స్వయంగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపు కొనవలెను. లేనియెడల పై పిటిషన్‌ను మీ పరోక్షమున తీర్మానింపబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

వాయిదా తేదీ: 04-09-2024

బెల్లపు సత్యనారాయణ,
కోసూరి వెంకటేశ్వరరావు, అడ్వకేట్స్
కస్తూరిబాయిపేట, విజయవాడ-10
సెల్: 9246472253, 9030785229

గాయపడిన క్వారీ కార్మికునికి మెరుగైన వైద్యం అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. పవన్ క్రషర్స్‌లో 50 మందికి పైగా కార్మికులు పని చేస్తున్నా ఏ ఒక్కరికీ కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ తదితరాలను యాజమాన్యం అమలు చేయడం లేదన్నారు. 26 రోజుల క్రితం ఇదే యాజమాన్యానికి చెందిన క్వారీలో తీవ్ర ప్రమాదం జరిగి ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే దుర్మరణ పాలయ్యారని గుర్తు చేశారు. కంకరు క్వారీల్లో తరుచూ జరుగుతున్న ప్రమాదాలపై జిల్లా స్థాయి అధికారులతో తక్షణమే సమీక్ష చేసి, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. క్వారీలన్నింటిపై, రక్షణ చర్యలపై ఆడిట్ చేయాలని తాము పలుసార్లు అధికారులను కోరినా పట్టించుకోవడంలేదని విమర్శించారు. లీజ్ గడువు పూర్తయిన క్వారీల్లో బండరాళ్లు, మట్టి కింద పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల ప్రమాదం చోటుచేసుకున్న అల్ట్రాటెక్ సిమెంట్ ప్యాక్టరీలోని కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ తక్షణమే ఇటువంటి ప్రమాదాలపై జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సోమేశ్వరరావు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఒంగోలు రెండవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

MVOP NO : 145/2022

ముత్తనపల్లి గంగయ్య .... పిటిషనర్

మరియు

దేవరకొండ పృథ్వి వగైరాలు ... రెస్పాండెంట్స్

To

R1) దేవరకొండ పృథ్వి, S/o లంకేశ్వరరావు, రణధీర్ నగర్, కృష్ణలంక, విజయవాడ.

R2) ఎ.నాగేంద్రబాబు, S/o అన్నం వెంకటరావు, డోర్ నెంబర్ 67-1-36/17,NSM స్కూల్ రోడ్డు, పటమట, కైకలూరు పోస్టు, కృష్ణాజిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో 1,2, రెస్పాండెంట్‌లైన మీరు కోర్టు ద్వారా జారీ చేయబడిన నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయు చున్నారు. కావున కోర్టు వారు మీ యొక్క నోటీసుల నిమిత్తం తేదీ:22-08-2024కు వాయిదా వేసి యున్నారు సదరు తేదీన ఉదయం గం 10:30 లకు పై తెలిపిన కోర్టు నందు స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియపరచుకొనవలసినది లేనియెడలమీ పరోక్షమున పిటిషన్ పైవిచారణ జరిపి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
శిరిగిరి రంగారావు
శిరిగిరి సరళ
పిటిషనరు తరపు న్యాయవాదులు
ఒంగోలు

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

నా క్లయింటు మరియు తెలంగాణా రాష్ట్రం, వరంగల్ అర్బన్, హన్మకొండ, పాలమూరు గ్రిల్ హెూటల్ దగ్గర, టీచర్స్ కాలనీ, జి.ఆర్. స్కేర్ అపార్టుమెంటు, ఫ్లాట్ నెం. 402రు కాపురస్తులు తుమ్మల వెంకటేశ్వరరావు గారి భార్య తుమ్మల కృష్ణవేణి, అనువారు నాకు ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియ చేయునది ఏమనగా -

నా క్లయింటు యన్.టి.ఆర్.జిల్లా, ఇబ్రహీంపట్నం న.రి వారి ఇలాకా, గొల్లపూడి గ్రామ రీ సర్వే 04/3 డోర్ నెం.22-17/1రు సమీపమున గల ఫ్లాట్ నెం. 150న్ని దాఖలా చ.గ. 335.77లుగా గల ఖాళీ నివేశన స్థలమును చందన బేబి సరోజిని గారి వల్ల క్రయం పొంది ది.18-07-2024న ఉయ్యూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజునెం. 11359/2024రుగా రిజిష్టరు పొందియున్నారు. తదుపరి నా క్లయింటు ది. 2007-2024న ఉదయం సుమారు గం.10.00ల సమయంలో పై తెల్పిన విక్రయ దస్తావేజుకు లింక్ డాక్యుమెంట్ అయిన అనగా చందన బేబి సరోజినిగారు, ఇంటేటి పాల్ గారి వల్ల క్రయం పొంది విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో ది.14-06-1982న దస్తావేజు నెం.5866/1982గా రిజిష్టరు కాబడిన క్రయ దస్తావేజును ఫోటోస్టాట్ తీయించుకొను నిమిత్తం ఉయ్యూరు సెంటర్కు వెళ్లుచుండగా మార్గ మధ్యంలో ఎక్కడో పోయినది. సదరు దస్తావేజు కొరకు ఎంత వెదికిననూ దొరకలేదు.

కావున పై తెల్పిన విక్రయ దస్తావేజు నెం.5866/1982రు ఒరిజినల్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నా అడ్రస్సుకు గాని లేక పై తెల్పిన నా క్లయింటు అడ్రస్సుకు గాని అందచేయవలసినది లేదా నా సెల్ నెంబరుకు ఫోన్ చేయవలసినదిగా కోరుచున్నాను.

ఉయ్యూరు
ది.13-08-2024

టి.చంటిబాబు
అడ్వకేట్ అండ్ నోటరీ
కాటూరు రోడ్డు ఉయ్యూరు.
కృష్ణాజిల్లా.
సెల్ నెం. **9393534130**

వేలం ప్రకటన
మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు జిల్లాజడ్జి వారి కోర్టులో

E.P. No. 102/2018 in O.S. No. 330/2015

Between :
Reddypalli Venkata Rao, S/o Guru Murthy, D.No. 41-30/7-16, Chalasani Nagar, Krishna Lanka, Vijayawada - 520013
..... DHR

and

Eruvuri Venkata Reddy, S/o venkaiah, R/o D.No. 76-17-472, Urmila Subba Rao Nagar, Bhavani Puram, Vijayawada - 520012. ..... JDR

పై నెంబరు ఇ.పి.లో జెడిఆర్‌కి చెందిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిలో సగం వాటాను (1/2 షేర్) శ్రీ కోర్టువారు ది. 27-9-2024 తేదీ ఉదయం 10-30 గం.లకు వేలం వేయుదురు. కావున కావలసిన వారు ఆ రోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టుకు హాజరై వేలం పాటలో పాల్గొనవచ్చును.

Schedule :

An extent of 72 Sq.yards of site consisting of RCC building therein bearing Dr. No. 76-17-472, Plot No. 472 in Rs. No. 7 (P) 8, 9 (P) and 17 (P) situated in Urmila Subba Rao Nagar, Bhavanipuram, Vijayawada, Krishna Dist. in which The JDR is having undivided half share along with his brother Eruvuri Krishna Reddy being bounded by :
East : Plot No. 454, South : Plot No. 471,
West : Road, North : Plot No. 473.
DHR Value : Rs. 15,00,000/-
Amin□s Value : Rs. 21,60,000/-
JDR□s 1/2 share value : Rs. 10,80,000/-
వేలం జరుగు తేది : 27-09-2024
ఉదయం 10-30 గం.లకు

Vijayawada
Dt.13-8-2024

G.V.N.N.S.N.Murthy,
K.Prakash Rao,
Advocate for DHR
Cell No. 9395111156, 9849196029

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 6వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టుకు

I.A.No:64/2024 in IP No: 72/2015

Between
Official Receiver Krishna, Machilipatnam,
.... Petitioner

and

1.దేవగానుగుల రామ వీర వెంకట వర ప్రసాద్ s/o వెంకట సుబ్బారావు,ది. D.No.14/421-1, బైపాస్ రోడ్డు, ఈడేపల్లి, మచిలీపట్నం.
2. ముప్పిరి శెట్టి మురళీకృష్ణ s/o నాగేశ్వరరావు D.No. 14/421-1, బైపాస్ రోడ్డు,మచిలీపట్నం.
....4,5 ప్రతివాదులు.

పై నంబర్లో ప్రతివాదులైన మీ హాజరు 04-09-2024 నాడు వాయిదా అయివున్నది. కావున ఆ రోజున ఉదయం గం.10.30ని. స్వయముగా గాని లేక న్యాయవాది ద్వారా గాని పైకోర్టు వారు ఎదుట హాజరై మీపై గల ఆక్షేపణలు తెలుసుకొనగలరు. లేనియెడల మీకు పరోక్షముగా తదుపరి గ్రంథము జరిపించబడునని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

వాయిదా 04-09-2024.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం

శ్రీపతి బాలసుబ్రమణ్యం,
పిటిషనర్ తరపు న్యాయవాది, మచిలీపట్నం.

మైనింగ్ ఇనిస్టిట్యూట్‌ను ఏర్పాటు చేయాలి : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రాష్ట్రంలో మైనింగ్ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రత్యేక మైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను ఏపీలో ఏర్పాటు చేయలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని, మరియు కేంద్ర మైనింగ్ సెక్రటరీ కె.ఎల్.కాంతారావును రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం ఢిల్లీలో కలిసి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో మైనింగ్ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని, సీబెడ్ మైనింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, బీచ్ శాండ్ మైనింగ్ కోసం వచ్చిన దరఖాస్తుల్ని త్వరగా పరిష్కరించాలని వినతిపత్రం అందించారు.అలాగే జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ప్రాంతీయ కార్యాలయాలను కూడా ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లోని

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీలు) మరియు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీలు)లో మైనింగ్, మినరల్ ప్రాసెసింగ్‌లో ప్రత్యేక కోర్సులను ప్రవేశ పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక గ్రానైట్ ప్రమోషన్ బోర్డును ఏర్పాటు చేయాలని, ఆర్ఐఎన్ఎల్‌కు క్యాప్టివ్ ఇనుప ముడి ఖనిజం, బొగ్గు గనులను తక్షణమే కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. క్రిటికల్ మినరల్ ప్రాసెసింగ్ పెట్టుబడుల్ని ఏపీ ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలని, ఆఫ్‌షోర్ మైనింగ్ వేలంలో పాల్గొనేందుకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు.

బీచ్ టూరిజం అభివృద్ధికి సహకరించండి

రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని మంత్రి కొల్లు రవీంద్ర కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి విద్యావతిని కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంగళవారం విద్యావతిని కలిసిన ఆయన పలు అంశాలపై ఆమెకు వినతిపత్రం అందజేశారు. బీచ్ టూరిజం అభివృద్ధికి కేంద్రం నుంచి సహకారం అందించాలని కోరారు.

కక్ష సాధింపు కాదు... చట్టప్రకారమే చర్యలు : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): అధికారం అడ్డుపెట్టుకొని జోగి రమేష్ కుటుంబ సభ్యులు చేసిన అక్రమాలు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయని టిడిపి జిల్లా అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణరావు, పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక పార్లమెంటు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భూమి వ్యవహారంలో అడుగడుగున జోగి రమేష్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడన్నారు. అక్రమలపై అగ్రిగోల్డ్ సంస్థ ఫిర్యాదుతో ఏసీబీ అధికారులు దర్యాప్తు చేసి జోగి రాజీవ్‌ను అదుపులో తీసుకోవడం జరిగిందని దీనికి చంద్రబాబు నాయుడుకి ఎటువంటి సంబంధం లేదన్నారు. గతంలో జోగి రమేష్ నారా చంద్రబాబు నాయుడు ఇంటి మీదికి దాడికి వెళ్లారని దాని కక్ష సాధింపు చర్యలో భాగంగా ఈ రోజు తన కుమారుడిని అరెస్ట్ చేశారని చెప్పడం హాస్యాస్పదమన్నారు. అతను బలహీన వర్గాలకు, గౌడ కులానికి చెందిన నాయకుడిని కాబట్టి కక్షతో ఇటువంటి చర్యలు చేస్తున్నారని తెలపడం హాస్యస్పదమన్నారు. చట్ట ప్రకారమే జోగి రాజీవ్‌ను అదుపులోకి తీసుకున్నారు తప్ప దీనిలో ఎటువంటి కక్ష సాధింపు చర్య లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, రూరల్ పార్టీ అధ్యక్షుడు కుంచనాని, జిల్లా లీగల్ అధ్యక్షులు మాదివాడ నరసింహారావు, కార్పొరేటర్ దేవరపల్లి అనిత, జిల్లా మహిళా అధికార ప్రతినిధి పాలపర్తి పద్మజ, టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిప్పళ్ళ కాంతారావు పాల్గొన్నారు.

అనధికార లేఅవుట్లలో విద్యుత్ సర్వీసు తొలగించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఉయ్యూరు మండలం గండిగుంట పరిధిలో గ్రామ పంచాయతీ గుర్తించిన అనధికా లే అవుట్లలో విద్యుత్ సర్వీసు కనెక్షన్లు తొలగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేసినట్టు సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ తెలిపారు. అనధికా ర లేఅవుట్లలో విద్యుత్ కనెక్షన్లు తొలగిచాలని ఏపీసీపీ డీసీఎల్ ఉయ్యూరు డివిజన్ డీఈకి ఏపీ సీ ఆర్డీఏ కమిషనర్ గతనెల 4న ఉత్తర్వులు జారీ చేసినందున ఈవిషయమై గ్రామ పంచాయతీ గుర్తించిన సర్వేనంబర్లు 218, 219, 206పి, 216/2, 229/1, 312, 206, 258/2, 229/1లోని విద్యుత్ కనెక్షన్లు తొలగించేందుక ఏపీసీపీడీ సీఎల్ ఎస్ఈ తగుచర్యలు తీసుకునేలా ఆదేశాలివ్వాలని కోరుతూ సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్ సెల్లో జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేసినట్టు శ్రీనివాసగౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు.

దిగువ ప్రాంత భూములకు సాగు నీరందిస్తాం : మండలి

ప్రజాశక్తి-కోడూరు: నియోజకవర్గ పరిధిలోని దిగువ ప్రాంత భూములకు సాగునీరు అందించడమే లక్ష్యమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. మంగళవారం కోడూరు మండల పరిధిలోని రామకృష్ణాపురం, ఊటగుండం, మందపాకల గ్రామాలకు వెళ్లే పంట కాలువలను ఆయన పరిశీలించారు. ఇరాలి పంట కాలవ పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. స్థానిక పరిస్థితులను గురించి రైతులను, ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం పంట కాలువల పట్ల డ్రైనేజీల పట్ల, పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే నేడు రైతులకు ఈ పరిస్థితి ఎదురైందన్నారు. కానీ నేడు రైతుల సమస్యలు పరిగణంలోకి తీసుకొని పంట కాలువల పూడికతీతకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి రైతులకు

పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు కషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు మండలి వెంకట్రామ్, ఇరిగేషన్ డీఈ రవికిరణ్, ఏఈ విజయకుమార్ పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక భరోసాకు కృషి

ప్రజాశక్తి-కంకిపాడు: మహిళల రక్షణ చట్టాలు ఆర్థిక భరోసా విషయంలో పటిష్టంగా న్యాయస్థానాలు కృషి చేస్తున్నాయని నాలుగవ సీనియర్ సివిల్ జడ్జి ఐదో మెట్రోపాలిటన్ సీనియర్ జడ్జి రాజారాం అన్నారు. కంకిపాడు పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం మండల న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయమూర్తి రాజారాం మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అందాల్సిన ఎలాంటి ఆర్థిక సహాయం అయినా పొందటానికి మహిళలు న్యాయస్థానాలను ఆశ్రయించి ఉచితంగా న్యాయం పొందాలని సూచించారు.ఉద్యోగులు భర్తను కోల్పోయి మహిళల పట్ల సానుభూతి చూపాలని కోరారు. మండల జిల్లా న్యాయ సేవ సంస్థల ద్వారా తమ హక్కులు సాధించుకోవాలని సూచించారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు. ఈ సదస్సులో మండల న్యాయ సేవ అధికార సంస్థ ప్రతినిధులు శివయ్య, సుబ్బారావు, మాజీ సర్పంచి వజ్రకుమారి, సర్పంచ్ రమణ, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అక్షయపాత్ర సభ్యులతో వెనిగండ్ల భేటీ

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ ప్రాంతంలో ఉన్న అక్షయపాత్ర ద్వారా అందిస్తున్న సేవలను ఫౌండేషన్ ఏపి వైస్ చైర్మన్ విలాస్‌విగ్రహదాస, రఘునందన దాసలు ఎమ్మెల్యే రాముతో భేటి అయ్యారు. మంగళవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే వెనిగండ్ల స్వగృహంలో హరే కృష్ణ మూమెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్ ఎపి ప్రతినిధులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ ఫౌండేషన్ వంటశాలల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. మనిషిలో ఆలోచన శక్తిని పెంపొందించేలా అక్షయపాత్ర, హరే కష్ణ మూమెంట్ ఫౌండేషన్ ద్వారా నిత్యం లక్షలాది మందికి శుచికరమైన ఆహారాన్ని అందిస్తూ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు: ప్రమాదం చెప్పి రాదని ఎవరైనా ఎప్పుడైనా ఎక్కడైనా ప్రమాదానికి గురికావచ్చు అలాంటి సందర్భాల్లో ప్రమాదానికి గురైన వ్యక్తిని కాపాడటం కనీస భాద్యతగా ముందుకు రావాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నారాయణ స్వామి అన్నారు. మంగళవారం తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణస్వామి మాట్లాడుతూ డ్రైవింగ్‌కు కావాల్సిన అర్హతలు, రోడ్డు సేఫ్టీ

పరికరాలు ప్రతిఒక్కరూ పాటించాలి అని అన్నారు. తద్వారా ప్రమాదాలను నిలువరించే అవకాశం ఉంటుంది అని అన్నారు. ఎల్మెట్ ధరించడం, త్రిబుల్ డ్రైవింగ్ నిలువరించడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించే వారిని నిలువరించడం, కారు ప్రయాణం లో సీటు బెల్టు ధరించడం లాంటి కనీస అవగాహన అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్కూరు ఎస్ ఐ సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివిఎస్‌కెవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బావిలో పడి రైతు మృతి

ప్రజాశక్తి-మోపిదేవి: బావిలో పడి రైతు మృతిచెందిన సంఘటన మోపిదేవి మండలం పెద్దకళ్లేపల్లి శివారు మేళ్లమర్రులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రైతు ఆకుల రామయ్య సోమవారం రాత్రి తన పొలానికి నీరు పెట్టి తెల్లవారుజామున మూడు గంటల సమయంలో ఇంటికి వచ్చాడు. ప్రమాదవశాత్తూ కాలు జారడంతో బావిలో పడి మృతిచెందాడు. రామయ్యకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమార్తెకు వివాహం కాగా, కుమారుడికి వివాహం కావాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉయ్యూరు ఎంపిడిఓగా విమాదేవి

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఉయ్యూరు ఎంపీడీవోగా జె.విమాదేవి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల ముందు ఉయ్యూరు నుంచి బదిలీపై వెళ్లిన విమాదేవి తిరిగి ఉయ్యూరుకు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. కార్యాలయ సూపరింటెండెంట్ డి.శకుంతల ఇతర ఉద్యోగులు ఆమెకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఇప్పటివరకు ఎంపీడీవోగా పనిచేసిన లక్ష్మీదేవి ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు.

వ్యవసాయ పనులు పరిశీలన

ప్రజాశక్తి-కోడూరు: రైతులే మన సమాజానికి వెన్నెముకని మనం తినే ఆహారాన్ని అందచేయటానికి రైతులు పడే కష్టాలు మరువలేనివని కోడూరు ఎస్సై పి.శిరీష అన్నారు. మంగళవారం కోడూరు గొల్లపాలెం రోడ్డు సమీపంలో వరి నాట్లు వేస్తున్న మహిళల దగ్గరకు వెళ్లి వారి వ్యవసాయ కష్టాలను తెలుసుకుంటూ వారితో పాటు కాసేపు నాట్లు వేశారు. రైతులు అందరూ ఎల్లప్పుడు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

జంక్షన్ సిఐ బదిలీ

ప్రజాశక్తి-గన్నవరం: హనుమాన్‌జంక్షన్ సీఐ నవీన్ నరసింహమూర్తి బదిలీ అయ్యారు. విఆర్ కు పంపుతూ ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. హనుమాన్ జంక్షన్ నూతన సీఐగా కేవీవీ ఎన్ సత్యనారాయణ నియమితులయ్యారు. నరసింహమూర్తి వైసీపీకి అనుకూలంగా వ్యవహరించారని, టిడిపి నాయకులపై అక్రమంగా కేసులు పెట్టారనే ఫిర్యాదులు నేపథ్యంలో ఆయన విఆర్‌కు పంపినట్లుగా చెప్తున్నారు.

రైతు బజార్లలో అందుబాటులో నిత్యావసరాలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): పెరుగుతున్న నిత్యావసరాల ధరలకు కళ్లెం వేసి, పేద మధ్యతరగతి వారికి నిత్యావసర సరుకుల ధరలు అందుబాటులోకి తీసుకురావడానికి క్రొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే కష్ణ జిల్లాల్లోని 9 రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వి. పార్వతి తెలిపారు. వీటి ద్వారా స్టీమ్ రైస్ (బి.పి.టి/సోనా మసూరి రకం) కేజీ రూ. 48, రా రైస్ (బి.పి.టి/సోనా మసూరి రకం) రూ.47, దేశవాళీ కందిపప్పు ధర కిలో రూ.150కు విక్రయాలు జరుపుతోందన్నారు. అంతకు ముందు డీఎస్ఓ వి.పార్వతి మంగళవారం స్థానిక రైతు బజార్లో ప్రత్యేక కౌంటర్ తనిఖీ చేశారు. ప్రభుత్వం తక్కువ ధరకు అందిస్తున్న కందిపప్పు, రా రైస్ , స్టీమ్ రైస్ విక్రయాలు, విక్రయిస్తున్న సరుకుల నాణ్యత పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే విక్రయించాలని సూచించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న నాగేశ్వరరావు, తదితరులు

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మానవసేవయే మాధవ సేవగా పరిగణించి, సర్వ మానవులలో ఐశ్వర్య చైతన్యం కలగాలని శ్రీ పరంజ్యోతి మానవ సేవా సమితి కన్వీనర్ ఉట్టి నాగేశ్వరరావు అన్నారు. 'శ్రీ పరంజ్యోతి పద్మావతి అమ్మ" జన్మదిన సందర్భంగా పలు వద్ధాశ్రమాల్లో దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. తొలుతగా శ్రీ పరంజ్యోతి మానవ సేవా సమితి ఆధ్వర్యంలో భవానీపురంలోని ఆర్టీసీ వర్కుషాపు రోడ్డులో గల వెంకట సాయి శ్రీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి కన్వీనర్ ఉట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ అమ్మ పుట్టినరోజు ఆగస్టు 15 సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవానీపురంలోని వెంకటసాయి శ్రీ వృద్ధాశ్రమంలో, కబేళా సెంటర్ వద్ద ఉన్న ఆశీర్వాద ట్రస్టులో, నవులూరులో ఉన్న అమ్మా నాన్న ఆశ్రమాలలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు బూర్లె వెంకటరావు, ఓంకార్, రవ్వ ప్రసాద్, సాగర్, దుర్గ ప్రసాద్, సుజన లక్ష్మీ, వాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా శుభ్రత పాటించాలి

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : విజయ వాడ రామవరప్పాడు గ్రామ పంచాయతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.విజయ మాట్లా డుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. దీనికి ప్రజలందరూ సహకరించాలని ఇండ్ల దగ్గర మురికి నీళ్ల మురికి కాలువలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమలు ఈగలు వాలకుండా జాగ్రత్తగా చూసుకోవాలని, చుట్టుపక్కల డ్రైనేజీ వ్యవస్థ పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. మురికి నీళ్లపై ప్రతిరోజు పిచ్చికారి చేస్తున్నామని దోమల నిర్మూలించడానికి తగు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం మురికి కాలువలో గంభుస్య చేపలను వదిలారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఇఒ జి.రామ్మోహన్‌రావు, హెల్త్ సూపర్వైజర్ టి.వి.సాంబశివరావు హెల్త్ అసిస్టెంట్ కొండపల్లి శ్రీనివాసరావు ఎఎన్ఎమ్స్ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

మువ్వన్నెల జెండా ప్రదర్శన

ప్రజాశక్తి - తిరువూరు : బ్రిటిష్ పాలకుల నుంచి భారతదేశాన్ని విముక్తి చేయ డానికి ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగా స్వాతంత్రం లభించిందని తిరువూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి మోతిలాల్ నాయక్ అన్నారు. తిరువూరు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం హార్ ఘర్ కా తిరంగ్ కార్యక్రమం నిర్వహించారు. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలైన సందర్భంగా 77 అడుగుల మువ్వన్నెల జెండాతో చేపట్టిన ప్రదర్శనలు చీరాల సెంటర్లో జడ్జి ప్రారంభించారు. రాజ్యాంగం ప్రతిపాదించిన హక్కులు, బాధ్యతలు ప్రతి పౌరుడు గుర్తుచేసుకొని నడుచుకోవాలని సూచించారు. తిరువూరు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు పసుమర్తి వెంకటేశ్వరరావు సభ్యులు కంచర్ల ముత్య ప్రసాద్, సంకురాత్రి జనార్దన్ రావు, నాగు బండి ప్రకాశరావు, కొమినేని రాజేష్ ఖన్నా, బొడ్డు ప్రకాష్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన ఎంపిడిఒ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎన్నికల సమయంలో జరిగిన బదిలీలలో భాగంగా గతంలో పనిచేసిన రామకృష్ణ నాయక్ మరల ఎంపిడిఒగా బాధ్యతలు తీసు కున్నారు. ఇబ్రహీంపట్నం ఎంపిడిఒగా పని చేసిన ఉమాదేవి గుంటూరు బదిలీపై వెళ్లారు.

క్వారీల్లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సి.హెచ్ శ్రీనివాస్ డిమాండ్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం, కంచికచర్ల : కంకర క్వారీల్లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించడంతో పాటుగా కనీస వేతనాలు, కార్మిక చట్టాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సి.హెచ్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం దొనబండ, పరిటాల క్వారీలను పరిశీలించిన అనంతరం అక్కడ పనిచేస్తున్న వలస కార్మికుల కుటుంబాలతో నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కంకర క్వారీల్లో భద్రతా చర్యలు చేపట్టి వాటిలో పనిచేస్తున్న కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు. జి.కొండూరు, ఇబ్రహీంపట్నం, కంచికచర్ల మండలాల పరిధిలో 154 క్వారీలు ఉండగా వాటిలో ప్రస్తుతం 69 నడుస్తున్నాయని, మైనింగ్ శాఖ అనుమతులు కూడా లేకుండా అక్రమంగా నడుస్తున్న క్వారీలు కూడా ఉన్నాయన్నారు. వీటిల్లో 5 వేల మందికి పైగా కార్మికులు పని చేస్తున్నారని, స్థానికులతో పాటు ఒడిషా, తమిళనాడు, బీహార్, ఛత్తీస్ ఘడ్ తదితర రాష్ట్రాల నుండి కూడా పెద్ద సంఖ్యలో వలస కార్మికులు కూడా పనిచేస్తున్నారని అన్నారు. వరుస ప్రమాదాలు జరిగిన నేపథ్యంలో సిఐటియు సమస్య తీవ్రతను జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకెళ్ళిందని, ఎక్కడా కార్మిక చట్టాలు అమలు కావటం లేదని పేర్కొన్నారు. రూ.50 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. క్వారీల్లో పనిచేసే కార్మికులందరికీ గుర్తింపుకార్డులు జారీచేయాలన్నారు. రోజువారి కూలి రోజుకి రూ.1500లు ఇవ్వాలి. ఇల్లు, ఇళ్ల స్థలాలు, మెరుగైన వసతి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కళ్యాణ్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.మహేష్, జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు, ఇబ్రహీంపట్నం మండల నాయకులు దుర్గ, కామేశ్వరరావు, రాజారావు, బుజ్జి, వంశీ, శివ, కొండలరావు, ప్రకాష్ రావు, పార్వతి, బేబి సరోజినీ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

క్వారీలను పరిశీలించిన సిఐటియు నాయకులు

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - కంచికచర్ల : ఉపాధి హామీ పనులను అందరూ సద్వినియోగపరచుకొని గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని డ్వామా పిడి జె.సునీత తెలిపారు. కంచికచర్ల మండలంలో 16వ విడత సామాజిక తనిఖీలో భాగంగా ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పంచాయతీరాజ్ బిల్డింగులు రోడ్లు, ఆర్డబ్ల్యూఎస్ రోడ్లు పెన్షన్లపై పనుల తీరు వేతనాల చెల్లింపుపై మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజా వేదికలో సామాజిక తనిఖీ జరిగింది. ఈ సందర్భంగా డ్వామా పిడి, ప్రొసీడింగ్ ఆఫీసర్ జె.సునీత మాట్లాడుతూ సిబ్బంది, పనుల నాణ్యత, మస్టర్ విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. మొక్కల నిర్వహణ గురించి మాట్లాడుతూ చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటించాలని ఆదేశించారు.

ఫీల్డ్ అసిస్టెంట్ తొలగింపు

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీల్లో భాగంగా ప్రజావేదిక బృందం వారు పరిశీలించిన అంశాలను రికార్డుల రూపంలో తెలియపరచారు. పరిటాల గ్రామపంచాయతీలో చనిపోయిన వారికి మస్టర్ నిర్వహణలో రూ.18 వేలు దుర్వినియోగం జరిగినట్లు ధ్రువీకరించారు. దీంతో సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ సిహెచ్.మౌనికను విధుల నుంచి తాత్కాలికంగా తొలగించాల్సిందిగా సిఫార్సు చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని పిడి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారిని విజయలక్ష్మి, క్వాలిటీ కంట్రోల్ అధికారి నాగిరెడ్డి, ఇన్చార్జి ఎంపిడిఒ బాలశంకరరావు, సామాజిక తనిఖీ అధికారి సూర్యనారాయణ, సోషల్ ఆడిట్ డిఆర్పీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా అభివృద్ధికి కలిసి రావాలి: ఎంఎల్ఎ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు కోరారు. తిరువూరు నగర పంచా యతీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పన, వ్యవసాయ రంగానికి సాగు నీరు, అన్ని గ్రామాలకు తాగునీటి సరఫరా కోసం ప్రత్యేక చర్యలు రూపొందిస్తున్నామన్నారు. నగర పంచాయతీ చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైస్ చైర్ పర్సన్ వెలు గోటు విజయలక్ష్మి, వెంకటేశ్వరి, కమిషనర్ లోవరాజు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

తిరువూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం సర్పంచ్‌ల శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే గ్రాండ్లను సద్వినియోగం చేసుకుంటూ పన్నుల రూపంలో వచ్చే ఆదాయాన్ని కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సర్పంచులకు తరచూ శిక్షణ ఇస్తూ వారికి పంచాయతీ పాలనపై అవగాహన పెంపొందించాలన్నారు. తిరువూరు ఇన్‌ఛార్జి ఎంపిడిఒ నాగేశ్వరరావు, ఇఒఆర్ డి.వెంకటరత్నం, రీసోర్స పర్సన్‌లు పాల్గొన్నారు.

17 నుండి రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలంలో భూ సమస్యల పరిష్కారం నిమిత్తం ఈనెల 17వ తేదీ నుండి సెప్టెంబర్ 14వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ నూతక్కి సురేష్ బాబు తెలిపారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సులపై విఆర్‌ఒలతో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సదస్సులో విధివిధానాలను తెలిపారు, గ్రామాల్లో గ్రామ సచివాలయాల వద్ద ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు, రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు. 16న పెద్దవరం, 17న తక్కెళ్ళపాడు, 20న లింగాలపాడు, లచ్చపాలెం, అడవి రావులపాడు, మునగచర్ల, 23న చందాపురం, కె.కంద్రిక అగ్రహారం, 24న కేతవీరుని పాడు, 27న అంబారుపేట, 28న అయిత వరం, 29న కంచల, 30న పల్లగిరి, సత్యవరం, సెప్టెంబర్ 3న రాఘవాపురం, 4న గోళ్ళమూడి, 5న రుద్రవరం, 6న దాములూరు, కొనతమాత్మకూరు, 10న తొర్రగుడిపాడులో, కొండూరులో మధ్యాహ్నం రెండు నుండి ఐదు గంటల వరకు, 11న రామిరెడ్డిపల్లి 12న జొన్నలగడ్డ, 13న మాగల్లు, 14న నందిగామ జిల్లా పరిషత్ పాఠశాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ఐలు వేణు కుమారి, వెంకటేశ్వరావు వీఆర్వోలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధికి ఇబ్రహీంపట్నం పాత్రికేయులు వినతిపత్రం సమర్పించారు. పవిత్ర సంగమం పరిశీలించేందుకు మంగళవారం ఇక్కడికి విచ్చేసిన మంత్రులు పార్థసారథి, ఆనం రామనారాయణ రెడ్డిని పాత్రికేయులు కలిశారు. జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని, అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసి గృహాలు నిర్మించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సారథి ఇప్పటికే జర్నలిస్టులకు గృహాలు నిర్మించే అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. సిఎం జర్నలిస్టులకు గృహాలు నిర్మించేందుకు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు హాఫీజ్ ఖాద్రీ, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

నాన్ బెయిలబుల్ వారెంట్

జగ్గయ్యపేట : జగ్గయ్యపేట జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో గతంలో పనిచేసిన సిఐ వై.వి.ఎల్ లచ్చు నాయుడు, ఎస్ఐగా పని చేసిన ఎస్.ప్రియకుమార్, కానిస్టేబుల్ ఎస్.చిరంజీవిరావు, జి.నాగరాజు, పి.హరిబాబులకు మంగళవారం కోర్టువారు నాన్ బెయిలబుల్ వారెంటు జారీ చేశారు. నూకల అస్మ, నూకల సాంబశివరావు గతంలో నూకల సాంబశివరావుపై అక్రమంగా అరెస్ట్ చేసి కొట్టినట్లు దాఖలైన క్రిమినల్ కేసులో సిసి నంబర్ 901/2017లో అరెస్టు వారెంటు జారీ చేశారు. 2017లో దాఖలైన ఈ కేసులో పలు సెక్షన్లు ఐ.పి.సి 452, 326, 365, 506,342, 343, 346 అర్/ డబ్ల్యూ 34 కింద పోలీసులపై కేసు నమోదు కాగా కోర్టుకు హాజరు కాకుండా నిర్లక్ష్యంగా ఉన్నారు. 2017 నుండి వాయిదాలకు సక్రమంగా హాజరుకానందున విచారించి అరెస్టు వారెంట్ జారీ చేసి కేసును ఈనెల 28కు వాయిదా వేశారు. నూకల సాంబశివరావు, నూకల అస్మ పిర్యాదు దారులు ఆని సీనియర్ న్యాయవాది పసుపులేటి సత్య శ్రీనివాసరావు తెలిపారు.

మాజీ మంత్రి జోగి రమేష్‌పై బుద్ధా ధ్వజం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సిఐడి జప్తుచేసిన అగ్రిగోల్డ్ ఆస్తులను అక్రమంగా కొనుగోలు చేసినందుకే మాజీ మంత్రి జోగి రమేష్ కొడుకును అరెస్టు చేశారని, దీనిపై జోగి రమేష్ రాద్ధాంతం చేయడం తగదని మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న ఘాటుగా విమర్శించారు. మంగళవారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అరెస్టుపై జోగి రమేష్ స్పందిస్తూ వెనుకబడిన వర్గానికి చెందిన నాయకుడిపై కక్ష సాధింపు అని మాట్లాడుతున్నాడని, గతంలో చంద్రబాబు ఇంటిపై దాడికి వచ్చి దౌర్జన్యం చేసినందుకు నీకు మంత్రి పదవి వచ్చిందని విమర్శించారు. అవినీతి కేసులో ఉంటే కులాన్ని అడ్డు పెట్టుకోవడం సిగ్గు చేటని అన్నారు.

మాట్లాడుతున్న బుద్ధా వెంకన్న

వివిఆర్ఎస్ఆర్ స్మారక అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: 16వ వల్లూరుపల్లి వెంకటరామ శేషాద్రిరావు స్మారక బహుమతులు ప్రదానోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యలో ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్‌లలో రాష్ట్ర మొదటి ర్యాంకర్‌కు, ప్రైవేట్ పాలిటెక్నిక్‌లలో మొదటి, ద్వితీయ ర్యాంకర్స్‌కు ప్రభుత్వం వారు అధికారికంగా ప్రకటించిన వివిఆర్ఎస్ఆర్ స్మారక అవార్డుల ప్రదానోత్సవం గుడ్లవల్లేరు పాలిటెక్నిక్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2024వ సంవత్సరానికి మొదటి, ద్వితీయ ర్యాంకర్స్‌కు బంగారు పతకాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమిషనరేట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వి.పద్మారావు పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన అనంతరం ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్ మాట్లాడుతూ అవార్డులు పొందిన ఇద్దరు విద్యార్థులు ఆడపిల్లలే అని వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, సన్నిహితులకు అభినందనలు తెలిపారు. పద్మారావు మాట్లాడుతూ పాలిటెక్నిక్ లాభాపేక్ష లేని ఒక విద్యా వ్యవస్థగా స్థాపించడంలో వల్లూరుపల్లి వెంకటరామ శేషాద్రిరావు ముఖ్య భూమిక పోషించారన్నారు. విద్యార్థులు ఎప్పుడు ఆకాశమే హద్దుగా ప్రయత్నాలు చేయాలని, మార్కుల కోసం కాకుండా జ్ఞానం కోసం విద్యను సంపాదించాలన్నారు. అనంతరం 2024వ సంవత్సరంలో రాష్ట్రంలో అన్నీ ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్‌లలో ర్యాంకులు సాధించిన పి.రిషికకు నగదు బహుమతి, బంగారు పతకం, ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వల్లభనేని సుబ్బారావు, కోసెక్రటరీ, కరెస్పాండెంట్ వి.రామకృష్ణ, ఎస్ఆర్‌జిఇసి ప్రిన్సిపాల్ డా.బి కరుణకుమార్, ఫార్మసి కాలేజి ప్రిన్సిపాల్ ఎ.లక్ష్మణరావు, స్కూల్ డైరెక్టర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

19న టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరంలో నియోజకవర్గస్థాయి టిడిపి కార్యాలయాన్ని ఈ నెల 19వ తేదీ ప్రారంభిస్తున్నట్లు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం స్థానిక గ్యాస్ కంపెనీ వద్ద ఓ ప్రైవేట్ భవనంలో ఏర్పాటు చేస్తున్న కార్యాలయాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ మేరకు కార్యాలయ భవనానికి రంగులు వేయటం పూర్తికాగా, కార్యాలయంలో ఫర్నిచర్ ఇతరత్రా ఏర్పాట్లు వేగవంతంగా చేస్తున్నారు. ఈ సందర్భంగా కార్యాలయం లో పలు మార్పులు, చేర్పులు చెపుతూ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.

వాటర్ డిస్పెన్సర్ బహూకరణ

ప్రజాశక్తి-పెదపారుపూడి: మండల కేంద్రమైన పెదపారుపూడి శాఖా గ్రంథాలయానికి వాటర్ డిస్పెన్సర్‌ను మాజీ ఎంపిపి కాజ విజయలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు కాజ వెంకట లక్ష్మీ ప్రసాద్ మంగళవారం బహూకరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని లక్ష్మి, పాలడుగు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం: బాపులపాడు మండలం వీరవల్లి పాల సొసైటీలో 120 మంది రైతులకు ఒక లక్ష యాభై మూడు వేల రూపాయలు సంఘ అధ్యక్షులు కసుకుర్తి నిరంజనరావు చేతుల మీదగా మంగళవారం అందజేశారు. ఈ పంపిణీలో సొసైటీ డైరెక్టర్లు కోడేబోయినబాబి లంక వెంకటేశ్వరరావు దోసరి సురేష్ సొసైటీ కార్యదర్శి చలమూరి రామచంద్రరావు హెల్పర్ అమతపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎస్ఐ చినబాబుకు సత్కారం

ప్రజాశక్తి-చల్లపల్లి: సమాజ సేవలో పోలీసుల భాగస్వామ్యం స్ఫూర్తిదాయకం అని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ అన్నారు. సోమవారం రాత్రి చల్లపల్లిలో ఎస్ఐ సీహెచ్.చినబాబు బదిలీ సందర్భంగా అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ ఎస్ఐ చినబాబు ఉత్తమ విధులు నిర్వర్తించటంతో పాటు పేదలకు తనవంతు సహాయం అందించారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ చినబాబును విశ్రాంత డీఎస్పీ కే.హరిరాజేంద్రబాబు, అవనిగడ్డ, చల్లపల్లి సీఐలు త్రినాధ్, నాగప్రసాద్, ఎస్ఐలు రమేష్, ప్రతాప్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్, టీడీపీ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా నాయకులు హనుమానుల సురేంద్రనాధ్ బెనర్జీ, జీ.ప్రదీప్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, జనసేన పట్టణ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు అభినందించి సత్కరించారు.

బాలుడి వైద్యానికి 'పుట్టగుంట' సాయం

ప్రజాశక్తి-గన్నవరం: బాపులపాడు మండలం బొమ్ములూరులో అరుదైన వ్యాధితో బాధపడుతున్న బాలుడు సోదిమెళ్ల అశ్విన్ ఆపరేషన్‌కు ప్రముఖ పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్‌కుమార్ చేయూత అందించారు. అశ్విన్ పుట్టుకతోనే మల ద్వారం లేకుండా పుట్టి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. దీనికి శస్త్రచికిత్స చేయాల్సి ఉందని, ఇది చాలా సంక్లిష్టమైనది, ఖర్చుతో కూడుకున్నది కావడంతో తల్లిదండ్రులు రవికుమార్, రాజాకుమారి దిక్కుతోచని పరిస్థితుల్లో మనోవేదన పడుతున్నారు. శస్త్రచికిత్సకు సుమారు రూ.4 లక్షల వరకు ఖర్చవుతుందని చెప్పడంతో ఏం చెయ్యాలో దిక్కుతోచని పరిస్థితిలో తల్లడిల్లిపోతున్నారు. బాలుడి తల్లి రాజాకుమారి స్వగ్రామం బాపులపాడు మండలం బొమ్ములూరు కావడంతో తెలుగు యువత అధికార ప్రతినిధి గండేపూడి నితీష్ కుమార్, గ్రామస్తులు పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్ ఛైర్మన్ పుట్టగుంట సతీష్‌కుమార్‌ను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన ఆయన విజయవాడ ఆంధ్రా హాస్పిటల్ ఎండీ రమణమూర్తితో మాట్లాడారు. బాలుడికి శస్త్రచికిత్స చేయాలని కోరారు. దీనికి రమణమూర్తి కూడా సానుకూలంగా స్పందించి, తన వంతు తోడ్పాటు అందిస్తానని చెప్పారు. వైద్య ఖర్చులకయ్యే మొత్తాన్ని తానే భరిస్తానని పుట్టగుంట హామీ ఇచ్చారు.

వక్ఫ్ ఆస్తులు దుర్వినియోగం కాకుండా చూడాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్‌బోర్డు ఆస్తుల బిల్లులపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలని, వక్ఫ్ ఆస్తులు దుర్వినియోగం కాకుండా చూడాలని, ముస్లిం మైనార్టీలకు అన్యాయం జరిగితే పోరాటానికి సిద్ధమని జనసమ్మన్ యాత్రలో అజిత్ పవార్ తెలిపారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ జమీల్ అహ్మద్ బేగ్ అన్నారు. ఈ సందర్భంగా జమీల్ అహ్మద్ బేగ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ ఎన్‌డిఏ భాగస్వామి అయిన తెలుగుదేశం ప్రభుత్వం ఈ చట్టంపై కేంద్రంపై వత్తిడి తెచ్చి ముస్లిం వక్ఫ్ ఆస్తులు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అండగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ జమీల్ అహ్మద్ బేగ్ కోరారు.

శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు : సిఐ

ప్రజాశక్తి-కంకిపాడు: కంకిపాడు సర్కిల్ పరిధిలోని కంకిపాడు, ఉయ్యూరు రూరల్ మండలాల పరిధిలో శాంతిభద్రతలు అదుపులో ఉంటానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సీఐ జెన్యావుల మురళీకృష్ణ తెలిపారు. మంగళవారం కంకిపాడు పోలీస్ స్టేషన్లో విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మురళీకష్ణ మాట్లాడుతూ ప్రత్యేక మెగా ఏర్పాటు చేసి గంజాయి విక్రయాలు జరగకుండా నిఘా వ్యవస్థను పటిష్టం చేసినట్లు తెలిపారు. గంజాయి విక్రయాలపై కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని ప్రజలు ఇలాంటి విక్రయాలపై సమాచారం అందించాలని పోలీసు వారికి సహకరించాలని కోరారు. మద్యం విక్రయాలు పేకాట శిబిరాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సందీప్, హెడ్ కానిస్టేబుల్ చంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా యాత్ర

ప్రజాశక్తి-కంకిపాడు: పెనమలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలబాలికలతో హర్ ఘర్ తిరంగా అభియాన్ యాత్రలో మంగళవారం నిర్వహించారు. యాత్రను ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన సమన్వయకర్త ముప్పా రాజా, యేకుల విజయేంద్ర, అనుమోలు ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ వాహనాలపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు: విద్యార్థులు ఎలక్ట్రిక్ వెహికల్స్ విభాగాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సిద్ధర్థ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.ధనుంజయ అన్నారు. మంగళవారం మండలంలోని తేలప్రోలు ఉషారామ ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రిక్ వెహికల్స్‌పై ఆధునిక సాంకేతికతలపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు తాజా పరిణామాలతో పరిశోధన చేసి ప్రాక్టికల్‌గా పరిజ్ఞానం సంపాదించుకోవాలని దాని ద్వారా ప్రవేశపెట్టే నైపుణ్యం మీ భవిష్యత్తుకు బాటలు అని అన్నారు. వివిధ రకాల ఎలక్ట్రిక్ వెహికల్స్ పని విధానాలను వాటి ప్రాధాన్యతలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం హెడ్ కె నరేష్, ఛైర్మన్ సుంకర రామబ్రహ్మం, ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఉచిత బస్‌పాస్‌లు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో బాలబాలికలకు ఉచిత బస్సు పాసులను సీనియర్ న్యాయవాది కేవీ రమణ, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కెవిఆర్ కిషోర్ చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. ఆర్టీసీ సంస్థ అందిస్తున్న ఉచిత బస్సు పాసులకు అయ్యే ఖర్చులను కిషోర్ చెల్లించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రమణ మాట్లాడుతూ సమాజంలో సేవ చేయాలనే కోరిక అందరిలో ఉండదని, మంచి మనసు కలిగిన వారికి అలాంటి సేవా భావం ఉంటుందన్నారు. సేవా కార్యక్రమాలు చేస్తున్న కిషోర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు టిఎస్ఆర్‌కె ప్రసాద్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి : ఎంపిపి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కొడాలి సురేష్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో జగనన్న కాలనీలో లేఅవుట్లు ఏర్పాటు చేయకపోవడంతో ఇళ్ల నిర్మాణం జరగలేదని ఉలవలపూడి గ్రామ సర్పంచ్ పామర్తి కన్య భాస్కర్‌రావు తెలిపారు. అలాగే ఎన్ఆర్జిఎస్ పనులు వివరాలు సర్పంచులకు తెలపాలని కోరారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వార్షిక నివేదికను వివరించారు. ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. సమావేశంలో వైస్ ఎంపీపీ రవికుమార్, ఎంపీడీవో డి.కృష్ణవేణి, తాసిల్దార్ మల్లికార్జునరావు, ఇఓపిఆర్‌డి దిలీప్‌కుమార్, ఎఓ ఇమ్రాన్ పాల్గొన్నారు.

78 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ

ప్రజాశక్తి - నందిగామ : ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో 78 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 78 మీటర్ల జాతీయ జెండాతో ఆజాది ర్యాలీ నిర్వహించారు. స్థానిక చైతన్య కళాశాల నుండి గాంధీబొమ్మ విగ్రహం వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు కె.గోపాల్, గోపి నాయక్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం 200 సంవత్సరాలు పోరాడి తెల్లదొరల నుండి దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన అమరుల స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. వారు కలలుగన్న స్వాతంత్రం నేడు పాలకులు వంచిస్తున్నారని వాపోయారు. నేటికీ దేశంలో సామాజిక, ఆర్థిక అసమానతలు తీవ్రమయ్యాయని అన్నారు. అందరికీ విద్య ఉపాధి నేటికీ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ నాయకులు మాధవ్, కమల్, మండల నాయకులు నరసింహ, అభిషేక్, వెంకటేష్, కాజు, ప్రసాద్, ప్రజాసంఘాల నాయకులు కే.వెంకటేశ్వరరావు, జె.దామోదర్ శ్రీనివాస్, నారాయణ, పాల్గొన్నారు.

తెలంగాణా మద్యం పట్టివేత

జగ్గయ్యపేట : తెలంగాణా నుండి మండలంలోని అనాసాగరం బెల్టు షాపునకు మద్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని మద్యాన్ని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట క్రాస్‌రోడ్ వద్ద నేషనల్ హైవే 65 పై మంగళవారం చేపట్టిన సోదాల్లో ఈ మద్యాన్ని పట్టుకున్నారు. తెలంగాణ నుండి కోదాడ మండలం దోరకుంటకు చెందిన సీమ్మర్తి రాజు అనే వ్యక్తి ద్విచక్ర వాహనం లోపల సీటు కింద, సైడ్ ప్యానెల్ లోపల, డూమ్ లోపల రహస్యంగా అమర్చి 200 మద్యం సీసాలను తరలిస్తున్నాడు. అనాసాగరం గ్రామానికి చెందిన పెద్దమల్ల నరసింహారావు అనే బెల్ట్ షాప్‌నకు సరఫరా చేసేందుకు తీసుకుని వెళ్తుండగా అధికారులు పట్టుకున్నారు.

అనాసాగరానికి చెందిన బెల్ట్ షాపు నిర్వాహకుడు పెద్దమల్ల నరసింహారావును స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇతర రాష్ట్రాల నుండి సుంకం చెల్లించని మద్యాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని జగ్గయ్యపేట స్పెషల్ ఫోర్స్ మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ ఎస్.మాణికంఠ రెడ్డి తెలిపారు.

అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు ఐసిడిఎస్ కార్యాలయంలో మంగళవారం జగ్గయ్యపేట మండల ప్రత్యేకాధికారి జి.ఉమామహేశ్వరరావు అధ్యక్షత మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 19,500 మంది పిల్లలకు గాను సుమారు 2009 మంది డ్రాప్ అవుట్‌లుగా ఉన్నారన్నారు. డ్రాపౌట్ విద్యార్థుల వివరాలు తెలుసుకునేందుకు మండల విద్యాశాఖ అనుసంధానంతో గ్రామీణ ప్రాంతాల్లో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, పట్టణ ప్రాంతాల్లో వార్డ్ ఎడ్యుకేషనల్, డేటా ప్రోసెసింగ్ సెక్రెటరీలచే సర్వే నిర్వహించేందుకు ఆదేశించామని తెలిపారు. ఈ సమగ్ర సర్వే ఈ నెల 31వ తేదీ లోపల పూర్తి కావాలని ఆదేశించినట్లు తెలిపారు. గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 2014 నుండి సిఎంఆఫైల్ లో నమోదయిన లబ్ధిదారులందరినీ గుర్తించి ఇంటి నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. బిఎల్ఆర్‌సి వరకు పూర్తి చేయటానికి 100 రోజుల లక్ష్యాలను గ్రామీణ ప్రాంతాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లను పట్టణ ప్రాంతాల్లో వార్డ్ సెక్రటరీలను ఆదేశించారు. ఈ నెల 16 నుండి 30 వరకు ప్రతి గ్రామం రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రీ సర్వేలో ఉన్న భూమి సమస్యలను, ముటేషన్‌లో పేరు మారకుండా పెండింగ్‌లో ఉన్న సమస్యలను, ఇతర భూ సమస్యలకు అర్జీలు నమోదు చేసుకోవాలని ప్రజలకు తెలియజేయాలని పంచాయతీ కార్యదర్శులకు తహశీల్దార్లకు తెలిపారు.

లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు జాతీయస్థాయి గుర్తింపు

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు జాతీయస్థాయిలో గుర్తింపు లభించిందని కళాశాల యాజమాన్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. విద్య మంత్రిత్వ శాఖ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన 2024 ప్రతిష్టాత్మక ఇండియా ర్యాంకింగ్ లలో లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు ఇంజనీరింగ్ విభాగంలో జాతీయస్థాయిలో ర్యాంక్ బ్యాండ్ 201-300 లో స్థానం సాధించిందని వారు తెలిపారు. ప్రతి ఏడాది విద్యా మంత్రిత్వ శాఖ దేశంలోని ఇంజనీరింగ్ విద్యాసంస్థలలో వివిధ ప్రామాణికాలైన రీసెర్చ్ ప్రాజెక్ట్, పరిశోధన ఫలితాలు, అధ్యాపకుల డాక్టరేట్‌ల సంఖ్యతో పాటు విద్యార్థుల ప్లేస్‌మెంట్స్, వివరాలు బోధనా సిబ్బంది పనితీరు, అధునాతన ల్యాబ్‌లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, విద్యార్థులు సాధించిన ఫలితాల ఆధారంగా ర్యాంకులను ప్రకటిస్తారన్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం తమ కళాశాలకు జాతీయస్థాయిలో

కళాశాల యాజమాన్యం, విద్యార్థులు

ఇంజనీరింగ్ విభాగంలో నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ రాంక్ బ్యాండ్ 201-300 రావడం గర్వకారణమని కళాశాల కో- ఫౌండర్, గౌరవ చైర్మన్ లకిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి, చైర్మన్ లకిరెడ్డి ప్రసాద్ రెడ్డి, ప్రెసిడెంట్ జి.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు తెలిపారు.

పంటల పరిశీలన

ప్రజాశక్తి - వత్సవాయి : డాక్టర్ కె.ఎల్.రావు కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు శాస్త్రవేత్తలు వత్సవాయి మండలంలోని అల్లూరుపాడు, వేమవరం గ్రామాలలో పత్తి, పసుపు, నాట్లు వేస్తున్న మిరప పంటలను పర్యవేక్షించారు. పసుపు పంటలో పోషకాల యాజమాన్యం, తెగుళ్ల నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. ఆర్యూరు మిరపరకం నాట్లు వేసే విధానాన్ని పర్యవేక్షించి రైతులు కృషి విజ్ఞాన కేంద్రాన్ని సంప్రదించి సలహాలను ఎప్పటికప్పుడు తీసుకోవలసినదిగా కోరారు. పత్తి, పంటలో ఎండు తెగులును గుర్తించారు నివారణ కొరకు ట్రైకోడెర్మా విరిడే రెండు కేజీలను 100 కిలోల పశువుల ఎరువుతో కలిపి భూమిపై చల్లాలని సూచించారు. లేనిపక్షంలో కార్బెండజిమ్ మాంకోజెబ్ మిశ్రమ శిలీంద్ర సంహారిణిని రెండు గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి ఎండిన మొక్కల ప్రదేశంలో, చుట్టుపక్కల నేల తడిచే విధంగా పిచికారి చేయటం వలన తద్వారా తెగులు వ్యాప్తిని నివారించాలని సూచించారు. అధిక తేమ వల్ల ఎర్రబడిన పొలాలకు తగిన సూచనలు తెలిపారు. ఈ సందర్శనలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కృష్ణంరాజు, డాక్టర్ కె.లక్ష్మీకళ, డాక్టర్. ఎన్.రాజశేఖర, సస్య రక్షణ విభాగం శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహితంగా ఉండాలని ప్రతిజ్ఞ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : నాశముక్త భారత్ అభియాన్ కింద ఐక్యంగా ఉండి సమాజం కుటుంబం స్నేహితులు మనమందరం డ్రగ్స్ రహితంగా ఉంటామని మైలవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అడవి క్వారీ అంగన్వాడీ కేంద్రంలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి అంగన్వాడీ కార్యకర్తలు సిహెచ్.జమలమ్మ, బి.అరుణ, అంగన్వాడీ హెల్పర్ సుకన్య అడవి క్వారీ స్కూల్ హెచ్ఎం కె.జ్యోతి మాస్టర్ వి.వెంకట్రావు, టీచర్ ఎల్.బేబీ రాణి పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి - వీరులపాడు : వర్షాకాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార పదార్థాలపై వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో అవగాహన కల్పించారు. అల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ తమ కిరణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య దృష్ట్యా వ్యాధుల నివారణకు చర్యలు చేపడుతున్నామన్నారు. నివాస ప్రాంతాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా కెనాల్స్ పలు ప్రాంతాల్లో దోమలు ముందు నివారణకు ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గౌతమ్ బాబు సబ్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఎం పి హెచ్ ఈవో వెంకటేశ్వర్ రెడ్డి గ్రామ సర్పంచి రామా వత్ కోటి, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు బాధ్యతగల పౌరులుగా ఎదగాలి

ప్రజాశక్తి - ఎ.కొండూరు : విద్యార్థులు చదువుతో పాటు సమాజంలో మంచి బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగాలనే లక్ష్యంతో విశ్వ మానవ సంక్షేమ సంఘం నిరంతరం కృషి చేస్తున్నదని విశ్వమానవ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పి.మస్తాన్‌రావు అన్నారు. ఎ.కొండూరు మండలంలో చీమలపాడు, ఎ.కొండూరు, కంభంపాడు గ్రామాల్లో ఉచిత ట్యూషన్ సెంటర్లను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 100 ట్యూషన్ సెంటర్లు నిర్వహించటానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ట్యూషన్ సెంటర్లలో చదువుతోపాటుగా పై లక్షణాలను పిల్లలకు అందించడం ప్రధానంగా ఉండాలని అందుకోసం ప్రతి శనివారం ప్రత్యేక క్లాసులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవ సంఘం నాయకులు రామరాజు, జెవివి.నాయకులు ఎం.నాగేంద్ర ప్రసాద్, ప్రజాసంఘాల నాయకులు ఆళ్ళ అమ్మిరెడ్డి, పి.ఆనందరావు, జెట్టి వెంకటేశ్వరావు, ట్యూషన్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల తిరంగా ర్యాలీ

ప్రజాశక్తి - మైలవరం : 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఆహ్వానిస్తూ మంగళవారం స్థానిక లీలావతి గిరిజన పాఠశాల విద్యార్థులు తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడత లక్ష్మీనారాయణ స్వాతంత్ర ఉద్యమం, కోసం ప్రాణ త్యాగం చేసిన వారి చరిత్రలను వివరించారు. దేశభక్తుల వేషధారణలతో పలువురు విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి రాధా కుమారి, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి - మైలవరం : ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని లక్కిరెడ్డి అనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇళ్ల రవి అన్నారు. స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ బోటని, ఎన్ఎస్ఎస్, ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం మెగా ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటడమే కాకుండా పెంచాలని అవి భావితరాల వారికి మంచి వాతావరణం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.రంగారావు, ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్, ఫిజిక్స్ అధ్యాపకురాలు వి.ఉమాలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయవిజ్ఞాన సదస్సు

జగ్గయ్యపేట : మండల లీగల్ సర్వీస్ అథారిటీ జగ్గయ్యపేట ఆధ్వర్యంలో హైకోర్టు వారి ఉత్తర్వుల మేరకు జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.శోభారాణి మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ వేడి నీటిని తాగాలని, వికలాంగుల హక్కులను తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు, ట్రెజరర్ మెట్టెల ఆంజనేయులు, దాసరి నాగేశ్వరావు, మన్నెం మురళి తదితరులు పాల్గొన్నారు.

15న అన్నక్యాంటీన్ ప్రారంభం

జగ్గయ్యపేట : పట్టణంలోని కమలా థియేటర్ సెంటర్‌లో 15వ తారీఖు నుంచి ప్రారంభం కానున్న అన్న క్యాంటీన్ పునరుద్ధరణకు సంబంధించిన పనులను మంగళవారం అధికారులు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరామ్‌లతో కలిసి జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్ పరిశీలించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ ఈ నెల 15వ తారీఖు అన్న క్యాంటీన్లను రాష్ట్రవ్యాప్తంగా పునఃప్రారంభి స్తామని పేదవాడి ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనేని రాధా, కూరపాటి సైదులు, జంగా నరసరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాజ్యాంగ ప్రతులు పంపిణీ

ప్రజాశక్తి - తిరువూరు : ప్రతి విద్యార్థికి భారత రాజ్యాంగంలోని ప్రాథమిక అంశా లు తెలియాలనే ఉద్దేశంతో శాసన మండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు రూపొందించిన రాజ్యాంగ ప్రతులను గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులుపాడు వి.సాయిరాం విద్యార్థు లకు పంపిణీ చేశారు. పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎం. రాంప్రదీప్ దాతల సహకారంతో పుస్తకాలను కొనుగోలు చేశారు.

సాగుచేసే రైతుల పేరుతో ఈ పంట నమోదు

ప్రజాశక్తి - తిరువూరు : పంటను సాగుచేసే రైతుల పేరు మాత్రమే ఈ- పంట ఆప్ లో నమోదు చేయాలని సహాయ వ్యవసాయ సంచాలకులు జి.కెనడి రైతు సేవా కేంద్రాల సిబ్బందికి ఆదేశించారు. తిరువూరు డివిజన్ పరిధిలోని మూడు మండలాల రైతు సేవా కేంద్రాల సిబ్బందికి 2024-25 ఖరీఫ్ సీజన్ ఈ -పంట నమోదుపై, పంట కోత ప్రయోగాలపై మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ-పంట ఖరీఫ్ సీజన్ నుండి జియోకో-ఆర్డినేట్స్ ఆధారంగా పంట వేసిన సర్వే నంబరుకు వెళ్లే పంట నమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు. సిబ్బంది త్వరిత గతిన పంట నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. సెప్టెంబర్ 15వ తేదీ నాటికి పంట నమోదు ప్రక్రియ పూర్తి చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండల అధికారులు పాల్గొన్నారు.

20 నుండి ఓటర్ల జాబితా పరిశీలన : కలెక్టర్

ప్రజాశక్తి-గుడివాడ : ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం 2025లో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి అక్టోబర్ 18వ తేదీ వరకు బూతు స్థాయి అధికారులచే ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ ద్వార తెలిపినట్లు జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాష్ట్రవ్యాప్తంగా జిల్లా ఎన్నికల అధికారులతో ఓటర్ల జాబితా తయారీపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం 2025లో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి అక్టోబర్ 18వ తేదీ వరకు బూతు స్థాయి అధికారులచే ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలన

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ కూడా చేపట్టాలన్నారు. అక్టోబర్ 19వ తేదీ నుండి 28వ తేదీ వరకు ముసాయిదా ఓటర్ల జాబితా తయారు చేయాలన్నారు. వచ్చే సంవత్సరం జనవరి 1వ తేదీన అర్హత ప్రామాణికంగా 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులను కొత్త ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. అక్టోబర్ 29వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించాలన్నారు. నవంబర్ 28వ తేదీ వరకు ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు గాని, ఫారం 6, 7, 8 క్లేయిములను గాని స్వీకరించాలన్నారు. వచ్చే జనవరి 1వ తేదీన జాబితాను పరిశీలించుకుని 6వ తేదీన చివరి ఓటర్ల జాబితాను ప్రచురించాలన్నారు. ఓటరు నమోదు చేసే అధికారులు (ఈఆర్‌వోలు) ఏఈఆర్ఓ లకు ఓటర్ల నమోదుపై శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. కృష్ణ-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం వచ్చే సంవత్సరం మార్చి 29 తేదీతో కాలపరిమితి ముగియనున్నందున ఆ ఎన్నికకు సంబంధించి తాజా ఓటర్ల జాబితా కూడా షెడ్యూల్ ప్రకారం తయారు చేయలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో గుడివాడ ఆర్ డి ఓ పద్మావతి మున్సిపల్ కమిషనర్ జి.బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

అధికారులకు సత్కారం

ప్రజాశక్తి-పెదపారుపూడి: టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్‌చౌదరి, ప్రధాన కార్యదర్శి మాసిముక్కు రాంబాబు మండలంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ రంగారావు, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డిలను తమ కార్యాలయాలలో పుష్పగుచ్చాలు, శాలువాలతో మర్యాదపూర్వకంగా మంగళవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దానబోయిన వెంకటనారాయణ, రాజేష్, కిషోర్, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

16 నుంచి రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండలంలో ఈనెల 16వ తేదీ నుంచి సెప్టెంబర్ 18వ తేదీ వరకు జరిగే రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ బి.విజయప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 16న మల్లంపల్లి, బోళ్లపాడు, 17న యండకుదురు, 20న వి.రుద్రపురం, 22న చిలకలపూడి, 24న మల్లాయి చిట్టూరు, 27న పూషడం, 28న దేవరకోట, బిరుదుగడ్డ ఎలికలకుదురు, 29న కొత్తపల్లి, 31న దాలిపర్రు, సెప్టెంబర్ 3న తాడేపల్లి, 4న కొడాలి, 5న చిట్టూర్పు, 6న లంకపల్లి, 10న వేములపల్లి, 11న చినకళ్ళేపల్లి, 12న పాపవినాశనం, 13న శ్రీకాకుళం, 14న తెలుగురావుపాలెం, 17న అచ్చంపాలెం, 18న ఘంటసాల గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద సదస్సులు జరుగుతాయని తెలిపారు.

అవయవదానం ప్రతిఒక్కరి నినాదం కావాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు: జీవించి ఉండగా రక్తదానం, మరణించాక అవయవదానం ప్రతిఒక్కరి నినాదం కావాలని ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ పి.మురళి అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్రపంచ అవయవదాన దినోత్సవం కార్యక్రమంలో మురళి ముఖ్యఅతిథిగా పాల్గొని క్లబ్ ప్రత్యేకంగా రూపొందించిన అవయదాన అవగాహన కరపత్రాలు, పోస్టర్లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా అవయవదానం అవగాహన పెంపొందించే గోడగడియారం బోర్డును ప్రభుత్వ వైద్యశాలకు లయన్స్ ప్రతినిధులు అందజేశారు. ఈసందర్భంగా మురళి మాట్లాడుతూ అవయవ దానానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వారు వెద్యశాలలో సంప్రదింస్తే తగిన సహకారం అందిస్తామన్నారు. . క్లబ్ జిల్లా డిప్యూటీ సెక్రటరీ నూకల వెంకట సాంబశివరావు మాట్లాడుతూ అన్ని దా నాల్లో కెల్లా మహెూన్నతమైన అవయవదానం వ్యక్తి జీవితానికి అత్యంత గౌరవాన్నిస్తు ందన్నారు. తనతల్లి సుబ్బమ్మ మరణానంతరం ఆమె నేత్రాలు ఐబ్యాంకుకు దానం చేసి నట్టు గుర్తుచేశారు. అవయవదానం ప్రోత్సహించడం సామాజిక బాధ్యతగా బావిస్తూ ఈకార్యక్రమం ఏర్పాటుచేసినట్టు క్లబ్ జోన్-2 చైర్పర్సన్ ఎండి ఇస్మాయిల్ అన్నారు. ప్రజల్లో అవగాహన

పెంచేందుకు కరపత్రాలు పంపిణీచేస్తున్నట్టు పేర్కొన్నారు. సాంబ శివరావు తల్లి మరణానంతరం ఆమెకళ్లు దానం చేయడం అభినందనీయమన్నారు. అ వయవాలు అందక నిత్యం ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితుల్లో అవయవ దానంపై మరి ంత ప్రచారం అవసరమని, విస్తతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి దీనిపై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాలని ఫార్మాసిస్టు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్సీ సీనియర్ ఫార్మసి ఆఫీసర్ మహీధర్ అన్నారు. క్లబ్ కార్యదర్శి నెల్లి రాంబాబు, ప్రతినిధులు నల్లా శ్రీనివాస్, హాసన్ అహ్మద్, సీహెచ్సీ ఎన్టీసీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

ప్రజాశక్తి-గన్నవరం: పౌరుల్లో దేశభక్తిని పెంపొందించేందుకు దేశవ్యాప్తంగా ఆగస్టు 9 నుంచి 15వ తేదీ వరకు హర్ ఘర్ తిరంగా ప్రచారాన్ని సాగతుందని, గన్నవరం నియోజకవర్గంలో ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పిలుపునిచ్చారు. జాతీయ సమైక్యతను, సమగ్రతను కాపాడటం దేశ పౌరులుగా అందరి బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.

జయరాజు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-గుడివాడ : దళితుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న వ్యక్తి పొంగులేటి జయరాజు అని దళిత నాయకులు బొడ్డు విల్సన్‌బాబు, దోనే కోటిబాబు, యరమల్ల వీరస్వామి, నత్త రవికుమార్, వల్లభపురపు బుజ్జిబాబు, దారం ఉపేంద్రలు అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్

భవన్‌లో ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షులు పొంగులేటి జయరాజు 59వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దళిత సంఘాల నాయకులు హాజరై పొంగులేటిని పూలమాలలతో సత్కరించి జన్మదిన కేక్‌ను కట్‌చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు దారం కరుణాకర్, సింగవరపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు : మండలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ నాగాయలంక మండల పరిధిలోని కమ్మనమోల, బావదేవరపల్లి గ్రామాలలో మంగళవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లో వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్న రైతులను కలిసి సాగునీటి సరఫరాపై ఆరా తీశారు. నూతన ప్రభుత్వం రాగానే నియోజకవర్గంలో చేపట్టిన ఇరిగేషన్ డ్రైనేజీ అభివద్ధి పనులతో సాగునీటి సమస్య లేదని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. పంట కాలువలు డ్రైనేజీలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రైతులకు మేలు చేస్తున్నామని బుద్ధప్రసాద్ తెలిపారు. గత ప్రభుత్వంలో ఎదురైన ఇబ్బందులు పునరావతం కాకుండా తమ ప్రభుత్వంలో గెలిచిన రోజు నుంచే ఇరిగేషన్ డ్రైనేజీలపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఫలితంగా నియోజకవర్గంలో ప్రభుత్వ నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులను శరవేగంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, బావ దేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయభాస్కర్, ఇరిగేషన్ డిఈఈ రావెళ్ల రవికిరణ్, ఏఈ రవితేజ రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి

జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య, జెండా వీరుడు తోట నరసయ్య స్ఫూర్తితో విద్యార్థులు దేశభక్తి భావాలు పెంపొందించుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. మంగళవారం ఎస్‌విఎల్ క్రాంతి కళాశాలలో హర్ ఘర్ తిరంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా భారతమాత చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ పతాక

రూపకర్త పింగళి వెంకయ్య స్వగ్రామం చల్లపల్లి మండలం యార్లగడ్డ కావడం జెండా వీరుడు తోట నరసయ్య నాయుడు స్వగ్రామం చల్లపల్లి మండలం పాగోలు కావడం ఈ ప్రాంతానికే గర్వకారణం అన్నారు. తన తండ్రి మండలి వెంకటకృష్ణారావు విద్యార్థి దశలోనే స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండల వెంకట్రావు, కళాశాల కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

మంచి పనులు చేస్తేనే జీవితానికి సార్థకత

ప్రజాశక్తి-గన్నవరం: మంచి పనులు చేస్తేనే జీవితానికి సార్థకత చేకూరుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక షటిల్ ఇండోర్ స్టేడియంలో కెవిఆర్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి కెవిఆర్ కిషోర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దలు పొట్లూరి బసవరావు, టిఎస్ఆర్‌కె ప్రసాద్, తిరివిధి వెంకయ్య మాట్లాడుతూ చిన్నతనం నుండి కిషోర్ ఎంతో చదువులోనూ, క్రీడల్లోనూ రాణించి గుర్తింపు పొందారని తెలిపారు. డాక్యుమెంట్ రైటర్‌గా రాణిస్తున్నారని చెప్పారు. తాను సంపాదించిన దాంట్లో కొంత సమాజ సేవకు కేటాయించడం ఆదర్శనీయమని పేర్కొన్నారు. జీవితంలో ఉన్నత మైన స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. యువ నాయకులు నిడమర్తి బుజ్జరావు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు చిల్లపల్లి శ్రీనివాసరావు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్, వాకర్స్ సభ్యులు ఆలీ, చెన్నకేశవరావు, సీనియర్ న్యాయవాది కలపాల వెంకటరమణ పాల్గొన్నారు.

పమిడిముక్కల ఎంపిడిఒగా రామకృష్ణ

ప్రజాశక్తి-పమిడిముక్కల

పమిడిముక్కల మండల అభివృద్ధి అధికారిగా పిబి రామకృష్ణ నియమితులయ్యారు. మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు అధికారులకు ఆయనకు అభినందనలు తెలిపారు.

విరాళాల సేకరణ

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ మండలం నిడుమోలు గ్రామంలో కేరళ వయనాడ్ బాధితుల సహాయార్థం కౌలు రైతు సంఘం, సిపిఎం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. గ్రామస్తులు, వర్తక, వ్యాపారస్తుల నుండి మొత్తం 5,200 రూపాయలు సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి పంచకర్ల రంగారావు, సహాయ కార్యదర్శి శీలం

నారాయణరావు, ముద్దుల బసవరావు, ఉప్పలపు వెంకటాద్రి, ం కొనకళ్ల రాంబాబు, కాకి రాజశేఖర్ పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి శిక్షణతో ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి-ఉంగుటూరు: నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో శిక్షణ తీసుకోవడం వల్ల భవిష్యత్తు శుభప్రదమవుతుందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. మంగళవారం స్వర్ణ భారత్ ట్రస్ట్ విజయవాడ చాప్టర్ ఆత్కూరులో నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి, పేద వర్గాల యువతరానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని వారి కాళ్లపై వారు నిలబడడానికి కుటుంబానికి ఆసరాగా ఉండడానికి ఈ నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ విషయంలో యువతరానికి చేదోడువాదోడుగా స్వర్ణ భారత్ ట్రస్ట్ సేవలు అభినందనీయం అన్నారు. వృత్తి విద్యా కోర్సులపై ప్రభుత్వాలే కాకుండా ప్రైవేటు సంస్థలు కూడా దృష్టి సారించాలని తద్వారా యువతకు మంచి భవిష్యత్తు దొరుకుతుందని అన్నారు. యువతరం చదువుతో పాటు సంస్కారాన్ని అలవర్చుకోవాలని సంస్కారం లేని చదువు నిరర్థకమైనది అన్నారు.

కీర్తిలాల్స్‌కు 'కలర్డ్ జెమ్ స్టోన్ రింగ్ ఆఫ్ ది ఇయర్' అవార్డు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ వజ్రాలు బంగారు ఆభరణాల బ్రాండ్ కీర్తిలాల్స్‌కి ఇటీవల ముంబైలో జరిగిన రిటైల్ జ్యువెలర్ ఇండియా అవార్డ్స్ 2024 19వ ఎడిషన్‌లో ప్రతిష్టాత్మకమైన 'కలర్డ్ జెమ్ స్టోన్ రింగ్ ఆఫ్ ది ఇయర్' అవార్డు లభించింది. ఈ సందర్భంగా నగరంలోని కీర్తిలాల్స్ షోరూంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ.సందర్భంగా కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ శాంత కుమార్ మాట్లాడుతూ నగల ఉత్పత్తిలో వినూత్న డిజైన్ అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించడంలో కీర్తిలాల్స్ నిబద్ధత ఈ అవార్డు ద్వారా గుర్తించబడిందన్నారు. అవార్డు గెలుచుకున్న జెమ్ స్టోన్ ఉంగరం కీర్తిలాల్స్ అంకితభావానికి సరైన ఉదాహరణ అన్నారు. ప్రతి భాగాన్ని విలువైనదిగా నిర్ధారించడానికి, బ్రాండ్ పరిశోధన, అభివృద్ధి బృందం ఈ మారుతున్న ప్రాధాన్యతలను అర్థం చేసుకోవడానికి, వాటిని అందించడానికి అవిశ్రాంతంగా పని చేస్తుందన్నారు. 1939 నుండి ఎనిమిది దశాబ్దాలుగా కొనసాగుతున్న వారసత్వంతో, డైరెక్ట్ డైమండ్ సోర్సింగ్, అత్యాదునిక ప్యాక్టరీలు, అత్యాధునిక డిజైన్ స్టూడియో ఆగ్రశ్రేణి ఉత్పత్తి పద్ధతులతో కూడిన పూర్తి కార్యాచరణతో, కీర్తిలాల్స్ ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ వజ్రాల సమ్మేళనంగా పేరు తెచ్చుకుందని చెప్పారు.

నిమ్రా కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మండల పరిధిలోని జూపూడి నిమ్రా ఫార్మసీ కళాశాలలో మంగళవారం 2018-2024 సంవత్సరంలో ఫార్మా డీ పూర్తి చేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిమ్రా విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ తమ్మినైన నారాయణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ డిగ్రీని పూర్తి చేసిన తర్వాత ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే నైపుణ్యత తో కూడిన విద్యను నేర్చుకోవాలని దానివల్ల మంచి అవకాశాలను అంది పుచ్చుకోవచ్చని తెలిపారు. మంచి ఉద్యోగాలను సంపాదిం చడం వల్ల వారి కలను సాకారం చేసుకున్న వారవుతారని ప్రిన్సిపల్ డాక్టర్ జనార్దన్ తెలిపారు. అనంతరం కళాశాలలో ఫార్మా డీ పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోలా రాజరాజేశ్వరి, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

డిష్ వాషర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గృహోపకరణాల పరిశ్రలో అగ్రగామి సంస్థ ఇఎస్‌హెచ్ హోమ్ అప్లయెన్సెస్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ బాష్, సీమెన్స్ డిష్ వాటర్‌ల సరికొత్త శ్రేణి మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ రీజనల్ ఇన్‌ఛార్జి కె.ఈశ్వర్ కుమార్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని ఓ హోటల్‌లో మంగళవారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న కుటుంబాలతో పాటు పెద్ద కుటుంబాల వారి అవసరాలను తీర్చేందుకుగానూ అత్యాధునిక డిష్ వాషర్‌లను తీసుకువచ్చామన్నారను. ఇవి 15 ప్లేస్ సెట్టింగ్ సామర్థ్యంతో వస్తాయన్నారు. సరికొత్తగా నలుపురంగుల్లో సొగసైన స్టెయిన్‌లెస్ స్టీల్ బేస్‌ను కలిగి ఉంటాయన్నారు. రానున్న కాలంలో మరిన్ని ఉత్పత్తులు వినియోగదారుల చెంతకు తీసుకువచ్చి అందించనున్నట్లు తెలిపారు.

ఘనంగా రమేష్ హాస్పిటల్స్ 36వ వార్షికోత్సవ వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న ఆస్పత్రి ఎండి రమేష్‌బాబు, సిబ్బంది, తదితరులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : 36 ఏళ్లుగా రమేష్ హాస్పిటల్ అత్యున్నత వైద్య విధానాలతో ప్రజలకు వైద్య సేవలు అందిస్తుందని హాస్పిటల్ ఎండి డాక్టర్ రమేష్ బాబు అన్నారు. అత్యున్నత నాణ్యమైన వైద్య సేవలందించే మేయో క్లినిక్, క్లివ్ లాండ్ క్లినిక్ ల స్ఫూర్తితో ప్రత్యేకమైన వెల్ నెస్ సెంటర్లను ఏర్పాటు చేయాలనీ భావిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే అమరావతి రాజధాని ప్రాంతంలో క్వాటర్నరీ కేర్ హాస్పిటల్ ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు రమేష్ బాబు వెల్లడించారు. రమేష్ హాస్పిటల్ 36 వ వార్షికోత్సవం విజయవాడ బందరు రోడ్డులోని ఓ హోటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు, సిబ్బందితో హాస్పిటల్ ఎండి డాక్టర్ పోతినేని రమేష్ సమావేశమై సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోగులకు వైద్య సేవే లక్ష్యంగా హాస్పిటల్ ను ఏర్పాటు చేసి అనేక మందికి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. విజయవాడ, గుంటూరు, ఒంగోలు లో 925 పథకాలతో మల్టి సూపర్ స్పెషలిటీ సేవలు అందిస్తున్నామని అన్నారు. 1988 లో ఆసుపత్రి ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు నూతన ఒరవడితో ముందుకు వెళ్తున్నామని అన్నారు. గోల్డెన్ అవర్ కాన్సెప్ట్‌ను తీసుకువచ్చి ప్రజల్లో గుండె జబ్బులపై అవగాహనా తీసుకువచ్చామని పేర్కొన్నారు. రమేష్ హాస్పిటల్ అంటే కార్డియాలజీ అనే అపోహ ఉండేదని కానీ తాము అన్ని వైద్య సేవలను అందించడం జరుగుతుందన్నారు.

ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి పెట్టుబడుల సేకరణ

కైనటిక్ గ్రీన్ సంస్థ ప్రతినిధి ప్రసాద్

ప్రజాశక్తి - అజిత్ సింగ్ నగర్ : భారతదేశానికి చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల ('ఇవి') తయారీదారు సిరీస్ ఏ నిధుల సేకరణలో భాగంగా భారీ పెట్టుబడి సేకరించినట్లు కైనటిక్ గ్రీన్ సంస్థ ప్రతినిధి ప్రసాద్ తెలిపారు. సింగ్ నగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 40 మిలియన్ అమెరికన్ డాలర్ సేకరణలో భాగంగా పేరెన్నికగన్న అంతర్జాతీయ ప్రైవేటు ఈక్విటీ సంస్థ, గ్రేటర్ పసిఫిక్ క్యాపిటల్ ('జిపిసి') నుంచి 25 మిలియన్ అమెరికన్ డాలర్లను సేకరించినట్లు తెలిపారు. కైనటిక్ గ్రీన్ 2016లో ఇ.వి రంగంలోకి ఒక మార్గదర్శక డిఇఎంగా ప్రవేశించిందన్నారు. సంస్థకు కైనటిక్ గ్రూప్ వ్యవస్థాపకులు ఫిరోడియా కుటుంబంలోని మూడో తరం సభ్యుడు సులజ్జా ఫిరోడియా మోత్వాని నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు. కైనటిక్ 50 సంవత్సరాలుగా భారతదేశ వాహన రంగంలో ప్రముఖ తయారీదారు ఆవిష్కర్తగా ఉందన్నారు. కైనటిక్ లూనా కైనటిక్ హోండాతో సహా ప్రసిద్ధ ఉత్పత్తులను ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పటి వరకు 10 మిలియన్లకు పైగా వాహనాలను విక్రయించింది. రాబోయే సంవత్సరంలో 1,00,000 ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జీసీసీ మేనేజింగ్ డైరెక్టర్, ఇండియా సహ- అధిపతి శ్రీ నందన్ దేశాయ్ మాట్లాడుతూ కైనెటిక్ గ్రీన్ యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లో చేరతారని తెలిపారు. 2024 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్న అదనపు 15మిలియన్ అమెరికన్ డాలర్ల నిధులను పొందడానికి కంపెనీ పెట్టుబడిదారులతో చురుకైన చర్చలు జరుపుతుందన్నారు.

అవయవదానంపై అవగాహన అవసరం

ఎంబివికె సదస్సులో డాక్టర్ సాయికృష్ణ

మాట్లాడుతున్న డాక్టర్ ఎం.వి.సాయికృష్ణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అపోహలు, మూఢ నమ్మకాలను విడనాడి ప్రతి ఒక్కరూ అవయవదానం చేయడానికి ముందుకు రావాలని, అమ్మ జన్మ నిస్తే... అవయవదానం చేసిన వ్యక్తి పునర్జన్మ నిస్తాడని ప్రముఖ నెఫ్రాలజిస్టు డాక్టర్ ఎం.వి.సాయికృష్ణ అన్నారు. మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం ఉదయం అవయవదానం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ ఎం.వి. సాయికృష్ణ మాట్లాడుతూ అవయవాలను దానంచేయడంలో చాలామందికి అనేక రకాలైన అపోహలు ఉనానయని ఈ కారణంగా అవయవదానం చేయడానికి ఇష్టపడటం లేదన్నారు. నేడు కొన్ని లక్షల మందికి అవయవదానం అవసరం ఉందని, అవయవదానం లేనికారణంగా కూడా ఎంతో మందిచనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రోజు రోజుకూ అవయవదానం కావాల్సిన వారి సంఖ్య పెరుగుతుందన్నారు. శరీరంలోని అనేక రకాలైన అవయవాలు ఉన్నాయన్నారు. ఏదైనా ఒక అవయవం పూర్తిగా పాడైన సందర్భంలో అవయవమార్పిడి అవసరం ఉంటుందని ఇటువంటి సమయంలో పూర్తిగా ఆరోగ్యంగా ఉన్న వారు అవయవాలను దానం చేయడం వలన ఆ వ్యక్తి ఆరోగ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు. అయితే అవయవాలను దానం చేసే సమయంలో పూర్తిస్థాయిలో చట్టబద్ధతతో, ప్రభుత్వ అనుమతి కారణంగానే జరగాలన్నారు. అవయవాలను దానం చేసే సమయంలో మన రాష్ట్రంలో జీవన్‌దాన్ ట్రస్టు ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకున్న తరువాత వారి నిబంధనలను అనుసరించి మాత్రమే అవయవదానం జరగుతుందన్నారు. అవయవదానం పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం ఆగస్టు 13వ తేదీన అవయవదానం దినోత్సవ వేడుకలను నిర్వహిస్తారన్నారు ఈ సందర్భంగా అవయవదానం గురించి పలువురు సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి కె.స్వరూపారాణి అధ్యక్షత వహించగా, సేఫ్ కార్యదర్శి జి.జ్యోత్స్న, అమ్మ ఫౌండేషన్ కార్యదర్శి వై.సుబ్బారావు, ఎంబివికె కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ పాల్గొన్నారు.

పైపులైన్లు ఏర్పాటు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కొండ ప్రాంతంలో పలుచోట్ల పాడైపోయి లీకవుతున్న పైపులైన్లు తొలగించి కొత్త పైపులైన్లు ఏర్పాటు చేయాలని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. ఈ విషయమై పలుమార్లు కమిషనర్‌కి వినతి పత్రాల ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. రూ.43 లక్షల వ్యయంతో 15వ ఆర్థిక సంఘం నుండి మంచినీటి వాటర్ పైప్‌లైన్లు మార్పునకు కేటాయించినట్లు, మంజూరై రెండేళ్ల అవుతున్న పనులు పూర్తికాకపోవడం దారుణమని అన్నారు. ఈ నేపథ్యంలో డివిజన్‌లో జరుగుతున్న పైపులైను పనులను బుధవారం సత్యబాబు పరిశీలన చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు నగరపాలక సంస్థకు త్వరితగతిన జమచేసి ఆగిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తికి సహకరించాలని కోరారు. హేమరాజు వీధిలో కొత్త పైపులైన్లు పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దుర్గారావు, శేషగిరి, రాము తదితరులు పాల్గొన్నారు.

పైపులైను పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సత్యబాబు

మధ్యాహ్నం భోజనం పరిశీలిస్తున్న సింధూర

చదువుతోనే ఐశ్వర్యం : జడ్జి

ప్రజాశక్తి - గంపలగూడెం : కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తిరువూరు సివిల్ కోర్టు అదనపు జూనియర్ జడ్జి అట్లూరి సింధూర తెలిపారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు స్థానిక కెజిబివి పాఠశాలను మంగళవారం రాత్రి సింధూర సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల ప్రతిభను పరిశీలించి మాట్లాడారు. పేద కుటుంబాలు చదువుతోనే ఐశ్వర్యవంతుల వుతారని జ్ఞాపకం చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించి, సమాజానికి గుర్తింపు తేవాలన్నారు. అనంతరం సిద్ధం చేసిన భోజన పదార్థాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ముందుగా, పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక అడ్వకేట్ అండ్ నోటరీ గోగిరెడ్డి కృష్ణారెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ మోక్షగుండం వెంకట్ లక్ష్మి ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు ఉన్నారు.

పుస్తకాలు పంపిణీ చేస్తున్న దాతలు

గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాల బహుకరణ

విజయవాడ : బందర్ రోడ్ గల ఠాగూర్ స్మారక గ్రంథాలయానికి సాయి సేవ సమితి సభ్యులు నాదెళ్ల ఉమాదేవి, కామేశ్వరి, సరస్వతి పుస్తకాలను అందించారు. స్థానిక ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో నిత్యం ఎంతోమంది విద్యార్థులు వివిధ రకాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని, డిఎస్‌సి విద్యార్థులకు కొత్తగా ముద్రణ ఆయిన పుస్తకాలను సాయి సేవా సమితి సభ్యులు గ్రంథాలయానికి బహూకరించారు. పత్రికలలో వచ్చిన పుస్తకాల బహూకరణ వార్తల ద్వారా సహాయం చేయాలని ఆలోచనతో ఈ పుస్తకాలను అందజేసినట్లు తెలిపారు. రూ.3వేల విలువైన 11 డిఎస్‌సి, బిఇడి పుస్తకాలను గ్రంథాలయానికి అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, గ్రంథపాలకురాలు కె.రమాదేవి, సాయి సేవా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

ప్రజాశక్తి - విజయవాడ : సూర్యరావు పేట పోలీస్టేషన్ పరిధిలో మ్యాన్ మిస్సింగ్ కేసు నమోదు అయిం ది. పి.రామరాజు (56) కనపడటం లేదని కుటుంబ సభ్యులు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సిఐ తెలి పారు. గులాబి తోటకు చెందిన 24-29-223/4, సెకండ్ లైన్, నేతాజి పబ్లిక్ స్కూల్ వద్ద ఇతని నివా సం. ఎవరయికయినా ఆచూకి తెలిస్తే 08662573092, 9391529599 నెంబర్లకు ఫోన్ చేయాలని కోరారు.